WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం 25 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 207
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

మహాలక్ష్మిపై సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్

హైదరాబాద్,జూలై24(సాక్ష్యం): ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా

మిగతా 2 లో..



## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

రాహుల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం
రాహుల్‌కు విషయాలన్నీ వివరించామం
మహేశ్ కుమార్ గౌడ్

న్యూఢిల్లీ,జూలై24(సాక్ష్యం): బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన

మిగతా 2 లో..



# తెలంగాణలో సమగ్రంగా సర్వే

దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

రాహుల్ హామీ మేరకు పకడ్బందీ సర్వే

- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బీసీ కోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్
- ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినల్‌లో బీసి కాదు..
- కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- కులగణన సర్వే నిర్వహించడం అంత తేలికకాదు
- తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు
- సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,జూలై24(సాక్ష్యం): స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని..

మిగతా 3 లో..

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

సామాజిక న్యాయంకోసం పోరాటం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత్, భట్టి, తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ,జూలై24(సాక్ష్యం): తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి

మిగతా 3 లో..



## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు

బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

లండన్,జూలై24(సాక్ష్యం): భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు– ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్–బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్–2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ– వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ–లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు– చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన

మిగతా 3 లో..

## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

- కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది
- మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ
- పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

న్యూఢిల్లీ,జూలై24(సాక్ష్యం): రాజ్యాంగబద్ద సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా..

మిగతా 2 లో..






## సాగర్ కుడికాల్వ నుంచి ఏపీకి నీరు విడుదల

అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన తెలంగాణ

హైదరాబాద్,జూలై24(సాక్ష్యం): శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు

మిగతా 3 లో..



## భారత టెక్కీలను దూరం పెట్టండి

- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూగుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

వాషింగ్టన్,జూలై24(సాక్ష్యం): గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో

మిగతా 2 లో..

## కేటీఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు


- ఎక్స్‌వేదికగా రేవంత్, కవితల విషెస్
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్‌చేసిన కేటీఆర్

హైదరాబాద్,జూలై24(సాక్ష్యం): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు

మిగతా 2 లో..

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- ములుగు జిల్లాలో భారీ వర్షాలు
- బొగత జలపాతం వద్ద ముంచెతుతున్న వరద
- పర్యాటకులు రాకుండా అధికారుల ఆంక్షలు
- గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష



న్యూఢిల్లీ,జూలై24(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో.. బొగత జలపాతం కనువిందు చేస్తోంది. అయితే.. బొగత జలపాతం ఉన్న ములుగు అటవీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో జలపాత సందర్శన సురక్షితం కాదని అటవీ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరించారు. బొగత జలపాతం దగ్గరకు రావొద్దని సూచించారు. జులై 26 వరకూ బొగత జలపాత సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించారు. బొగత జలపాతం సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించిన అటవీ శాఖ అధికారులు ముత్యాలధార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణపురంలో ఉన్న జలపాతాల సందర్శనపై శాశ్వత నిషేధం విధించడం గమనార్హం.బొగత జలపాతం వరంగల్ నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉంది. వాజేడు మండల పరిధిలో ములుగు పట్టణానికి 90 కిలోమీటర్ల దూరంలో బొగత జలపాతం ఉంది. అయితే.. కాస్త వర్షాలు తగ్గాక జలపాతం అందాలను చూసేందుకు వెళ్లడం మంచిదని అన్నారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను వాతావరణ శాఖ

మిగతా 3 లో..

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెలుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,జూలై24(సాక్ష్యం): తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది.

మిగతా 3 లో..

# సంపాదకీయం

## డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ-ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం.

# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.
ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం

# 2.0 ఉద్యమం



మొదటిపేజీ తరువాయి..

ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు.
దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీ-గా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.
ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

# తెలంగాణలో సమగ్రంగా సర్వే

మొదటిపేజీ తరువాయి..

ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు. కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు.

# బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

మొదటిపేజీ తరువాయి..

తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించామన్నారు. అలాగే తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్దంగా చేసిన తీరుపై పార్టీ అగ్ర నేతలకు వివరించామని, రెండు గంటలపాటు- సమావేశం జరిగిందన్నారు. మేం ఇచ్చిన సమాచారాన్ని రాహుల్ గాంధీ, ఖర్గే విన్నారని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై వారికి వివరించామన్నారు. గవర్నర్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన బిల్లులు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీని కోసం రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా సుప్రీం కోర్టు రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరినట్లు- తెలిపారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం చేయాల్సింది చేసింది.. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందన్నారు. శాసనసభలో బీజేపీ ఓటు- వేసింది.. కానీ, కేంద్రం వద్దకు వచ్చే సరికి బీజేపీ యూటర్న్ తీసుకుందని తెలిపారు. దీనిపై 9వ షెడ్యూల్ లో చర్చ జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. అంతేకాకుండా తాము ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతామని చెప్పకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలకు కుల గణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఇస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని.. ఒకవేళ కేంద్రం ఆమోదం తెలపకుంటే.. రాహుల్ నేతృత్వంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

మొదటిపేజీ తరువాయి..

నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.

### సాగర్ కుడికాల్వ నుంచి ఏపీకి

# నీరు విడుదల

మొదటిపేజీ తరువాయి..

నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు-తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పిఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు-ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి.

### రాష్ట్రవ్యాప్తంగా

# భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

ఇంకా హై అలర్ట్‌లోనే పెట్టింది. ఆ రెండు జిల్లాల్లో గురువారం కూడా అతిభారీ వర్షాలు కురిసాయి. ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, పరిస్థితులను బట్టి అది రెడ్ అలర్ట్ కిందకూ మారే అవకాశాలూ లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో ములుగు జిల్లా అతలాకుతలమైంది. బుధవారం ఉదయం 8.30 వరకే ములుగు జిల్లా వెంకటాపురంలో 25.5 సెంటీ-మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. అదే జిల్లా ఏటూరు నాగారంలో 18.5, మంగపేటలో 15.9, ఆలుబాకలో 14.9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. బుధవారం ఉదయం నుంచి కూడా అత్యంత భారీ వర్షాలు కురిశాయి.బుధవారం ఉదయం 8.30 నుంచి రాత్రి వరకు అక్కడ 21.5 సెంటీ-మీటర్ల వర్షపాతం రికార్డు అయింది. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరులో 23.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా మంగపేటలో 12 సెం.మీ, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రవీంద్ర నగర్‌లో 10.7, ములుగు జిల్లా ఏటూరు నాగారంలో 10.5, ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 10.2, ములుగు జిల్లా ఆలుబాకలో 10.1, కరీంనగర్ లో 9.3, గంగిపల్లిలో 7.5, భద్రాద్రి జిల్లా మణుగూరులో 7 సెంటీ-మీటర్ల చొప్పున వర్షం పడింది.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

**ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్)
**రిజిస్టర్డ్ ఆఫీస్:** ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్ ప్లాట్ నెం. 177, కలినా, సిఎస్‌టి రోడ్, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర శాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబై 400 098
**సిఐఎన్ నం:** L67120MH2008PLC181833
**బ్రాంచ్ ఆఫీస్:** హైదరాబాద్

ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై ది యాక్ట్ అని పిలుస్తారు) లోని సెక్షన్ 13(2) కింద**
మీరు మీ లోన్ ఖాతా యొక్క వడ్డీ మరియు ప్రిన్సిపల్ వాయిదాలను చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యారు మరియు పేర్కొన్న బకాయిలను క్లియర్ చేయడంలో విఫలమయ్యారు మరియు నిర్లక్ష్యం చేశారు కాబట్టి, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీ అందరికీ (రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు) చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేసాము.
ఫలితంగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆస్తి వర్గీకరణకు సంబంధించిన ఆదేశాలకు అనుగుణంగా ఖాతా పుస్తకంలో రుణ ఖాతాను నిరర్థక ఆస్తి (NPA)గా వర్గీకరించారు. నోటీసు "డెలివరీ చేయబడలేదు" అని తిరిగి ఇవ్వబడింది మరియు అందువల్ల మేము ఇప్పుడు చట్టంలోని 13(2) కింద మీ అందరికీ ఈ నోటీసు జారీ చేస్తున్నాము మరియు క్రింద జోడించిన నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఎల్&టి ఫైనాన్షియల్ లిమిటెడ్ (గతంలో ఎల్&టి హోల్డింగ్స్ ఫైనాన్స్ లిమిటెడ్)కు ఈ పేపర్ నోటిఫికేషన్ తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు, డిమాండ్ నోటీసు తేదీ నుండి చెల్లింపు లేదా అమలు వరకు అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహ తిరిగి చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నాము..
ఈ నోటీసు నిబంధనల ప్రకారం మీరు మీ బాధ్యతలను నిర్వర్తించకపోతే, చట్టంలోని సెక్షన్ 13(4) లేదా సెక్షన్ 14 కింద ఇవ్వబడిన అన్ని లేదా ఏదైనా హక్కులను మేము వినియోగించుకోవలసి ఉంటుంది. "ఇది చట్టం మరియు/లేదా కాలానుగుణంగా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద మాకు అందుబాటులో ఉన్న ఏవైనా హక్కులకు ఎటువంటి భంగం కలిగించదు."

| లోన్ అకౌంట్ నంబర్ | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/లు పేరు | డిమాండ్ నోటీసు తేదీ / ఎన్‌పిఏ తేదీ / బకాయి అమౌంట్ | | స్థిరాస్తి వివరణ (తనఖా పెట్టబడింది) |
|---|---|---|---|---|
| | | ఎన్‌పిఏ తేదీ | బకాయి అమౌంట్ (₹) నాటికి | |
| H112HL241224121134, H112HL241224121134L | 1. గరిసె సంధ్యారాణి | డిమాండ్ నోటీసు తేదీ: 11/07/2025 ఎన్‌పిఏ తేదీ: 31/05/2025 | రూ. 1,03,51,084.15/- (రూపాయలు ఒక కోటి మూడు లక్షల యాభై ఒక వేయి ఎనభై నాలుగు మరియు పదిహేను పైసలు మాత్రమే) 05/07/2025 నాటికి | **షెడ్యూల్-I** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జి.హెచ్.ఎం.సి. కాప్రా సర్కిల్ క్రింద, ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో మున్సిపల్ డోర్ నం. 3-4-82/1/ఎ/307, పిటిన్ నం. 1015501779 కలిగి ఉన్న సర్వే నం.82/1/పార్ట్‌లో "మేఫ్లవర్" పిలువబడే భవనం, బ్లాక్ నం.ఎ, మూడవ అంతస్తులో విస్తీర్ణం 1800 చ.అ. (1450 చ.అ. బిల్టప్ ఏరియా మరియు 350 చ.అ. కామన్ ఏరియా), విభజించబడని భూమితో కలిపి 11,213 చ.గజాలు మరియు బేస్మెంట్‌లో ఒక కారు పార్కింగ్ స్థలం 105 చ.అ. కలిగి ఉన్న ఫ్లాట్ నం.307 యొక్క యావత్తు. సరిహద్దులుగా |

| సరిహద్దులు | | |
|---|---|---|
| | తూర్పు | ఓపెన్ టు స్కై |
| | పడమర | ఓపెన్ టు స్కై |
| | ఉత్తరం | 6'-6" వైడ్ కారిడార్ |
| | దక్షిణం | ఓపెన్ టు స్కై |

సం/-
**తేదీ:** 25.07.2025
**ప్రదేశం:** హైదరాబాద్
**అధీకృత అధికారి**
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

## భారత టెక్కీలను దూరం పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫ్యాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెక్ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెక్ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయాంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్లేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం పాటు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ప్లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంలా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

## కేటీఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి..



సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్ లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్ డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదంతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## శివభక్తులపైకి దూసుకెళ్లిన కారు

భోపాల్,జూలై24(సాక్ష్యం): గ్వాలియర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రా- ముంబై నేషనల్ హైవేపై శివపురి లింక్ రోడ్డులో కారు అతివేగంతో కన్వరియాల పైకి దూసుకెళ్లడంతో నలుగురు భక్తులు చనిపోయారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. భదావనంలోని ఒక శివాలయం నుంచి గంగాజలం సేకరించి సిమారియా గ్రామానికి తిరిగి వస్తున్న కన్వరియాల బృందాన్ని అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టి బోల్తాపడింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోయి టైరు పేలడం వల్ల ఈ ఘటన ప్రమాదానికి దారితీసింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కన్వరియాలు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పోలీసులు ప్రమాదం స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

మొదటిపేజీ తరువాయి..

వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు- గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65 వేల మంది దాకా ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడబోతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటున్నాను.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటాం అనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నాలుగో రోజుకి చేరుకున్నారు. బీహార్‌లోని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ పై చర్చను నిర్వహించాలని ప్రతిపక్షాలు గత నాలుగు రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్లకార్డులు ప్రదర్శించంతో పాటు- వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేపట్టారు. దీంతో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు.


### ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: సరయు ప్లాజా, షాప్ నం.2-10-874/2/సి, మొదటి అంతస్తు, వడ్డేపల్లి విలేజ్, సుబేదారి, బ్యాంక్ కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | ముఫు దత్తు (రుణగ్రహీత) ముఫు వెంకటమ్మ (సహ-రుణగ్రహీతలు) Lan No. NHADI00001150855 & NHADI00001150858 | ఇం.నం. 6-6-24/13, కొత్త ఇంటి నం. 6-10-87, వార్డ్ నం.6, భుక్తాపూర్, ఆదిలాబాద్ జిల్లా. | రూ. 99,07,061.00 జులై 17, 2025 | రూ. 1,97,05,680/- / రూ. 19,70,568/- | ఆగస్టు 05, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 12, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 11, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఆగస్టు 11, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఆగస్టు 11, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఆగస్టు 11, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : జులై 25, 2025
ప్రదేశం : ఆదిలాబాద్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



### కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS

తార్నాక బ్రాంచ్, 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్ తార్నాక, స్ట్రీట్ నం.01, హైదరాబాద్-500017

**అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]**
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**
ఇందుమూలముగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా శ్రీమతి నాగపురి విజయలక్ష్మి (రుణగ్రహీత), శ్రీ నాగపూరి సదానందం (సహ-రుణగ్రహీత) మరియు శ్రీ టి.నారాయణ (గ్యారంటర్) నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన **రూ. 45,71,000/- (రూపాయలు నలభై ఐదు లక్షల డెబ్బై ఒక వేలు మాత్రమే) 25-07-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను రాబట్టుకొనేందుకు **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, తార్నాక బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **13-08-2025**న ఇ-వేలం నిర్వహించబడుతుంది. రిజర్వ్ ధర **రూ.45,00,000/- (రూపాయలు నలభై ఐదు లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ.4,50,000/- (రూపాయలు నాలుగు లక్షల యాభై వేలు మాత్రమే)**

**స్థిరాస్తి సంక్షిప్త వివరణ**
శ్రీ నగర్ కాలనీ (హనుమాన్ నగర్), ఉప్పల్ గ్రామం & మునిసిపాలిటీ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం పిన్‌కోడ్-500039 వద్ద సర్వే నెం.836 లోని ప్లాట్ నెం.17 & 18 సౌత్ పార్ట్‌లోని ఇంటి. నం.8-27/17 (కొత్త ఇంటి నెం.2-11-122/హెచ్), మొత్తం 240 చదరపు గజాల విస్తీర్ణంలోని 140 చదరపు గజాలు లేదా 117.04 చదరపు మీటర్లు, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1100 చదరపు అడుగులు ఉన్న నివాస గృహం యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.18 ఉత్తర భాగం, దక్షిణం: పొరుగువారి ఇల్లు (ప్లాట్ నెం.16), తూర్పు: పొరుగువారి ఇల్లు (ప్లాట్ నెం.21 & 22), పశ్చిమం: 20 అడుగుల వెడల్పు గల రోడ్డు.
**తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్ : ఏమీ లేవు**
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ https://www.canfinhomes.com/SearchAuction.aspxలో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: www.bankeauctionwizard.com

తేది: 25/07/2025
ప్రదేశం: తార్నాక

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.



### కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS

ప్లాట్ నెం. 28, బ్రహ్మరాంబిక కాలనీ, బీరంగూడ, ఆర్‌సి పురం, హైదరాబాద్-502032,
ఫోన్ నెంలు. 08455-280777, ఇ-మెయిల్: ramachandrapuram@canfinhomes.com,
వెబ్‌సైట్: www.canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం వసూలయ్యే తేది వరకు ఒప్పంద రేట్ల వంతున తదుపరి వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు రుణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన తేదీన స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి యొక్క వివరణ | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|---|
| 1 | రుణగ్రహీతలు శ్రీ బెల్లంకొండ కళ్యాణ్ కుమార్ | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, విద్యానగర్ వద్ద టిఆర్‌టి నెం. 213, 214, 215 & 216 లలో 544 చ॥గ॥లలో 28 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి 1100 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో నిర్మించబడి (కామన్ ఏరియాలతో కలుపుకొని) మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా 5వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 502, మున్సిపల్ నెం. 2-2-3/222 నుండి 225 (పిటిఐఎన్ నెం. 1090200507) యావదాస్తి. సరిహద్దులు: **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: రోడ్డు. **ఫ్లాట్ నెం. 502 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. | 02-05-2025 | రూ. 5,98,177/- (రూపాయలు ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల నూట డెబ్బై ఏడు మాత్రమే) | 19-07-2025 |
| 2 | రుణగ్రహీతలు శ్రీ రాజ్‌మేళ శంకరయ్య మరియు శ్రీమతి రాజ్‌మేళ లక్ష్మి | సంగారెడ్డి జిల్లా, జిన్నారం మం॥, నట్లూర్ గ్రామపంచాయతీ, కొర్లకుంట గ్రా॥ వద్ద 199 చ॥గ॥ల విస్తీర్ణము, 350 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో మంగళూరు టైల్స్‌తో కప్పబడిన పైకప్పు నివాస ఇం.నెం. 3-86 యావదాస్తి. సరిహద్దులు: **భూమి/ఇంటి కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఇస్నాపూర్ నారాయణ యొక్క ఇల్లు, దక్షిణం: రాజవోలు చిన్న మల్లేష్ యొక్క ఇల్లు, తూర్పు: శేకర్ రాజు యొక్క ఇల్లు, పడమర: జి.పి. రోడ్డు. | 02-05-2025 | రూ. 12,26,236/- (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే) | 08-05-2025 |
| 3 | రుణగ్రహీతలు శ్రీ కందుకూరి భాస్కరా చారి మరియు శ్రీమతి కందుకూరి సంధ్యారాణి | సబ్ రిజిస్ట్రార్ వనస్థలీపురం అధికార పరిధిలో, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, తొర్రూర్ గ్రా॥, రేణుకా నగర్ వద్ద సర్వే నెం. 383/1లో 120.00 చ॥గ॥లు లేదా 100.33 చ॥మీ॥ల విస్తీర్ణములోని 85.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఆర్.సి.సి.తో గ్రౌండ్ ఫ్లోర్ నివాస ఇం.నెం. 3-34/1 (పాత ఇం.నెం. 4-6) యావదాస్తి. **ఇం.నెం. 3-34/1 (పాత ఇం.నెం. 4-6) కొరకు సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కొత్తం కొండల్, తూర్పు: రోడ్డు, పడమర: ఖాళీ ప్లాటు. | 02-05-2025 | రూ. 31,35,723/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల ఇరవై మూడు మాత్రమే) | 08-05-2025 |
| 4 | రుణగ్రహీతలు శ్రీ వేమన కోటేశ్వర రావ్ మరియు శ్రీమతి వేమన సూర్యకుమారి | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి మం॥ మరియు గ్రా॥ వద్ద సర్వే నెంలు. 29 & 30 భాగములలో 27.27 చ॥గ॥ల (300.0 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 260లో నిర్మించబడిన శ్రీ సాయి బాలాజీ హైట్స్‌లోని 1250 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలుమరియు కార్ పార్కింగ్‌తో సహా రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 259, దక్షిణం: ప్లాట్ నెం. 261, తూర్పు: ప్లాట్ నెంలు. 265 & 264/ఎ, పడమర: 30' వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. | 02-05-2025 | రూ. 30,75,695/- (రూపాయలు ముప్పై లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల తొంభై ఐదు మాత్రమే) | 08-05-2025 |
| 5 | రుణగ్రహీతలు శ్రీ మహర్షి శ్రీ రాజు మరియు శ్రీమతి మహర్షి భారతి | హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం. 13 వద్ద పాత సర్వే నెం. 129/40/1, కొత్త సర్వే నెం. 286 లో 100 చ॥గ॥ల విస్తీర్ణములో మున్సిపల్ నెం. 8-2-676/1/బి/64 దక్షిణం భాగములో పూర్తైన గృహము యావదాస్తి. సరిహద్దులు: **భూమి సరిహద్దులు:** ఉత్తరం: శ్రీ యోగి తండ్రి ఎం రంగస్వామికి చెందిన ఇం.నెం. 8-2-676/1/బి/64 యొక్క ఉత్తరం భాగము, దక్షిణం: 15' వెడల్పు రోడ్డు, తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: ఆశ బేగం కు చెందిన ఆస్తి (ఇం.నెం. 8-2-676/1/బి/44/1). | 02-05-2025 | రూ. 5,98,177/- (రూపాయలు ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల నూట డెబ్బై ఏడు మాత్రమే) | 08-05-2025 |
| 6 | రుణగ్రహీతలు శ్రీ మహర్షి శ్రీ రాజు మరియు శ్రీమతి మహర్షి భారతి | హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం. 13 వద్ద పాత సర్వే నెం. 129/40/1, కొత్త సర్వే నెం. 286 లో 100 చ॥గ॥ల విస్తీర్ణములో మున్సిపల్ నెం. 8-2-676/1/బి/64 దక్షిణం భాగములో పూర్తైన గృహము యావదాస్తి. సరిహద్దులు: **భూమి సరిహద్దులు:** ఉత్తరం: శ్రీ యోగి తండ్రి ఎం రంగస్వామికి చెందిన ఇం.నెం. 8-2-676/1/బి/64 యొక్క ఉత్తరం భాగము, దక్షిణం: 15' వెడల్పు రోడ్డు, తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: ఆశ బేగం కు చెందిన ఆస్తి (ఇం.నెం. 8-2-676/1/బి/44/1). | 02-05-2025 | రూ. 5,98,177/- (రూపాయలు ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల నూట డెబ్బై ఏడు మాత్రమే) | 08-05-2025 |
| 7 | రుణగ్రహీతలు శ్రీ నాయిని రవితేజ | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి మం॥, బాచుపల్లి గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెంలు. 13/ఎ, 14/ఎ & 33 లలోని ప్లాట్ నెంలు. 4,5,6,7,8,9,10,11,12 & 13 లలోని "హై-రైజ్ ప్యారడైజ్"అను భవనములో 42.0 చ॥గ॥ల (3658 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటా కలిగిన 1324.0 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) గల 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 312, డోర్ నెం. 6-8/2/312 (పిటిఐఎన్ నెం. 1266105350) యావదాస్తి. సరిహద్దులు: **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 40 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 3 & 14, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 80 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం & స్టెయిర్‌కేస్, దక్షిణం: ఓపెన్ టు డక్ట్, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు డక్ట్. | 02-05-2025 | రూ. 45,34,040/- (రూపాయలు నలభై ఐదు లక్షల ముప్పై నాలుగు వేల నలభై మాత్రమే) | 08-05-2025 |
| 8 | రుణగ్రహీతలు శ్రీ మాదరి రామ్ నారాయణ్ రావ్ మరియు శ్రీమతి మాదరి భవాని | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, కాప్రా సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, పాత మల్లాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 83లో 112.0 చ॥గ॥ల విస్తీర్ణములో 276.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియాలోని ఇం.నెం. 3-1-192/1 యావదాస్తి. **సరిహద్దులు: ఇం.నెం. 3-1-192/1 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: 12' వెడల్పు రోడ్డు మరియు పొరుగువారి భూమి, దక్షిణం: 3'-0" వెడల్పు లేన్ మరియు నరసింహాకు చెందిన ఇల్లు, తూర్పు: 3'-0" వెడల్పు లేన్ మరియు ఆర్. బిక్షపతి కి చెందిన ఇల్లు, పడమర: ఆర్.యాదయ్యకు చెందిన ఇల్లు. | 02-05-2025 | రూ. 45,29,379/- (రూపాయలు నలభై ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 08-05-2025 |
| 9 | రుణగ్రహీతలు శ్రీ మొహమ్మద్ మక్దూమ్ అలీ, శ్రీమతి సలీమ్ సుల్తాన, శ్రీమతి మొహమ్మద్ ఇఫ్తేకర్ అలీ, శ్రీ మొహమ్మద్ ముజఫర్ అలీ, శ్రీ మొహమ్మద్ మన్సూర్ అలీ. | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కార్వాన్ సాహు, ఆసిఫ్‌నగర్, టప్పచ్చబుత్ర, సబ్జి మండి వద్ద భూమి విస్తీర్ణము 415.00 చ॥గ॥లలో 200.00 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3 భాగములోని మున్సిపల్ ఇం.నెం. 13-4-129/2లోని భాగము యావదాస్తి. సరిహద్దులు: **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: ఇం.నెం. 13-4-129/2లోని భాగము, దక్షిణం: పొరుగువారి ఇల్లు (ప్లాట్ నెం. 4), తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: రోడ్డు. | 02-05-2025 | రూ. 40,90,889/- (రూపాయలు నలభై లక్షల తొంభై వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | 08-05-2025 |

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ ఒక్కొక్క ఆస్తికి ఎదురుగా తెలిపిన మొత్తమును మరియు విడిపించుకునే తేదీ వరకు అందుమీద వడ్డీ కొరకు సిఎఫ్‌హెచ్‌ఎల్ వారి ఛార్జ్‌కి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

తేది: 22.07.2025,
ప్రదేశం: సంగారెడ్డి

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్



### यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India

भारत सरकार का उपक्रम / A Government of India Undertaking

**బోయిన్‌పల్లి బ్రాంచ్ సికింద్రాబాద్**

**బంగారు ఆభరణాల బహిరంగ వేలం నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకుకు తాకట్టు పెట్టిన ఈ క్రింది గడువు ముగిసిన/ NPA గోల్డ్ లోన్ ఖాతాలకు సంబంధించిన బంగారు ఆభరణాలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో 13.08.2025న మధ్యాహ్నం 3.00 గంటలకు క్రింద బ్రాంచ్‌లో బహిరంగ వేలంలో విక్రయించడం జరుగుతుంది. రుణం వివరాలు, వేలానికి ఉంచబడుతున్న ఖాతాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి-

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | రుణగ్రహీత పేరు | అకౌంట్ నం. మరియు స్కీమ్ | ఎన్‌పిఏ తేదీ | బకాయి ఉన్న మొత్తం | స్థూల బరువు | నికర బరువు | క్యారెట్స్ నాణ్యత |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బోయిన్‌పల్లి | ఎం మన్మోహన్ | 327406530001051 | 17-05-2025 | 2.16 | 57.70 | 52.00 | 22 |

ఆసక్తిగల వ్యక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బోయిన్‌పల్లి బ్రాంచ్ పేరుతో రూ. 10000/- ఈఎండీ డీడీ/నగదు (వాపసు)తో వేలంలో పాల్గొనవచ్చు. ఎటువంటి కారణం చెప్పకుండానే బ్రాంచ్ మేనేజర్ వేలాన్ని అంగీకరించవచ్చు/తిరస్కరించవచ్చు/వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు.

తేది: 24.07.2025
ప్రదేశం: బోయిన్‌పల్లి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోసం
బ్రాంచ్ మేనేజర్



### Canara Bank — డిమాండ్ నోటీస్

A Government of India Undertaking / सिंडिकेट Syndicate

ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/ఏ,
ప్లాట్ నం.85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం. 040-27725283

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు. మీరు మాకు అనుకూలంగా అమలు చేసిన సంబంధిత పత్రాల ఆధారంగా, క్రింద పేర్కొన్న షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించిన ఆస్తులను తనఖా పెట్టడం ద్వారా క్రింద పేర్కొన్న రుణం/క్రెడిట్ సౌకర్యాలు సక్రమంగా సెక్యూర్డ్ చేయబడ్డాయి. నిర్దేశించిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం మీరు మీ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైనందున, బ్యాంక్ రుణాన్ని నిరర్థక ఆస్తిగా వర్గీకరించింది. అందువల్ల, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద మొత్తం బాధ్యతను మీరు నిర్వర్తించాలని ఈ నోటీసు ద్వారా మిమ్మల్ని కోరుతున్నాము.

క్ర.సం. 1) టు, **రుణగ్రహీతలు/హామీదారులు! తనఖాదారులు: 1 శ్రీ ఖమర్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి** 9-4-87/1/1బి ఫ్లాట్ నెం 304 టోలిచౌకి, అల్ కరీం కాలనీ, గోల్కొండ, హైదరాబాద్ 500008. **(రుణగ్రహీత)**

**లయబిలిటీ బకాయి అమౌంట్: రూ.2,54,43,350.86/- (రూపాయలు రెండు కోట్ల యాభై నాలుగు లక్షల నలభై మూడు వందల యాభై మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే), ముస్ముందు వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలు NPA తేదీ:14-03-2024, డిమాండ్ నోటీసు తేదీ:15-07-2025**

స్థిరాస్తుల సెక్యూరిటీ అసెట్స్ వివరాలు: 1. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లోని పుత్లిబౌలిలో అభినందన్ టవర్‌లోని నాల్గవ అంతస్తులోని "ఫ్లాట్ నెం. 5-1-434,497,498/ఫ్లాట్ నెం. 407/4F" లోని బిల్ట్ అప్ ఏరియా 1000 చదరపు అడుగుల (ఒక కార్ పార్కింగ్ ఉన్న సాధారణ ప్రాంతాలతో సహా) వైశాల్యంతో, మున్సిపల్ నంబర్లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1- 498, 5-1-498/1, 5-1-498/2, 5-1-498/3, 5-1-498/5, 5-1-434, 5-1- 434/1 మరియు 5-1-434/2 కలిగిన ప్రాంగణంలోని మొత్తం 928.00 చదరపు గజాల భూమిలో 27.4 చదరపు గజాల విభజించబడని వాటాతో సహా మరియు వీటి సరిహద్దులు: **(PTIN నం. 1140526280) ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై. దక్షిణం: ఫ్లాట్ నం. 404 & కారిడార్. తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై.. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: మధుమతికి చెందిన ముల్గీలు. దక్షిణం: జామ్ బాగ్‌కు పబ్లిక్ రోడ్డు. తూర్పు: రాజా ధనరాజ్ గిరికి చెందిన ముల్గీలు. పశ్చిమం: జి.నర్సింహులు & ఇతరుల ముల్గీలు మరియు డబుల్ స్టోరీ. CERSAI ID: 400070063843 టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ ఖమర్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి**
2. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోని పుత్లిబౌలిలో 'అభినందన్ టవర్' లోని నాల్గవ అంతస్తు, ఫ్లాట్ బేరింగ్ నంబర్.5-1-434,497,498/ఫ్లాట్ నం. 408/4F, మున్సిపల్ నంబర్లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1- 498,5-1-498/1, 5-1-498/2, 5-1 498/3, 5-1-498/5, 5-1-434, 5-1-434/1 మరియు 5-1-434/2, బిల్ట్ అప్ ఏరియా 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో (ఒక కార్ పార్కింగ్ ఉన్న సాధారణ ప్రాంతాలతో సహా), మొత్తం 928.00 చదరపు గజాల విస్తీర్ణంలో 27.4 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో పాటు మరియు సరిహద్దులో: **(PTIN నం.1140526281) ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నం. 409, పశ్చిమం: ఫ్లాట్ నం. 407. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: మధుమతికి చెందిన ముల్గీలు. దక్షిణం: జామ్ బాగ్‌కు దారితీసే పబ్లిక్ రోడ్. తూర్పు: రాజా ధనరాజ్ గిరి ముల్గీలు, పశ్చిమం: జి.నర్సింహులు & ఇతరుల ముల్గీలు మరియు డబుల్ స్టోరీ. CERSAI ID: 400070063992. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ ఖమర్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి.**
3. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోని పుత్లిబౌలిలో "అభినందన్ టవర్", నాల్గవ అంతస్తులో, ఫ్లాట్ బేరింగ్ నెం.5-1-434,497,498/ఫ్లాట్ నం. 401/4F,ఉన్న మున్సిపల్ నంబర్లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1- 498,5-1-498/1, 5-1-498/2, 5-1 498/3, 5-1-498/5, 5-1-434, 5-1-434/1 మరియు 5-1-434/2 కలిగిన బిల్ట్ అప్ ఏరియా 1200 చదరపు అడుగుల (ఒక కార్ పార్కింగ్ ఉన్న సాధారణ ప్రాంతాలతో సహా) నిర్మించిన ప్రాంగణంలో, మొత్తం 928.00 చదరపు గజాల విస్తీర్ణంలో 27.4 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో విభజించబడని వాటా, దీని సరిహద్దు: **(PTIN నం. 1140526274) ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు ఫ్లాట్, నం. 402, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: మధుమతికి చెందిన ముల్గీలు . దక్షిణం: జామ్‌బాగ్‌కు పబ్లిక్ రోడ్. తూర్పు: రాజా ధనరాజ్ గిరి ముల్గీలు. పశ్చిమం: ముల్గీలు మరియు జి.నర్సింహులు & ఇతరుల డబుల్ స్టోరీ. CERSAI ID: 400072148659. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ ఖమర్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి.**

క్ర.సం. 1) టు, **రుణగ్రహీతలు/హామీదారులు! తనఖాదారులు: 1 శ్రీ ఖమర్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి** 9-4-87/1/1బి ఫ్లాట్ నెం 304 టోలిచౌకి, అల్ కరీం కాలనీ, గోల్కొండ, హైదరాబాద్ 500008. **(రుణగ్రహీత) 2. శ్రీ అఫ్తాబ్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి 13-6-437/7/2/బి బహదూర్ యార్ జంగ్ కాలనీ, గోల్కొండ హైదరాబాద్-500008 (హామీదారు)**

**లయబిలిటీ బకాయి అమౌంట్: రూ.1,62,89,126.82/- (రూపాయలు ఒక కోటి అరవై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఒక వంద ఇరవై ఆరు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే), ముస్ముందు వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలు NPA తేదీ:14-03-2024, డిమాండ్ నోటీసు తేదీ:15-07-2025**

స్థిరాస్తుల సెక్యూరిటీ అసెట్స్ వివరాలు: 1. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లోని పుత్లిబౌలిలో అభినందన్ టవర్‌లోని నాల్గవ అంతస్తులోని "ఫ్లాట్ నెం. 5-1-434,497,498/ఫ్లాట్ నెం. 407/4F" లోని బిల్ట్ అప్ ఏరియా 1200 చదరపు అడుగుల (ఒక కార్ పార్కింగ్ ఉన్న సాధారణ ప్రాంతాలతో సహా) వైశాల్యంతో, మున్సిపల్ నంబర్లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1- 498, 5-1-498/1, 5-1-498/2, 5-1-498/3, 5-1-498/5, 5-1-434, 5-1- 434/1 మరియు 5-1-434/2 కలిగిన ప్రాంగణంలోని మొత్తం 928.00 చదరపు గజాల భూమిలో 27.4 చదరపు గజాల విభజించబడని వాటాతో సహా మరియు వీటి సరిహద్దులు: **(PTIN నం. 1140526278) ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై. దక్షిణం: ఫ్లాట్ నం. 404 & కారిడార్. తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై.. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: మధుమతికి చెందిన ముల్గీలు. దక్షిణం: జామ్ బాగ్‌కు పబ్లిక్ రోడ్డు. తూర్పు: రాజా ధనరాజ్ గిరికి చెందిన ముల్గీలు. పశ్చిమం: ముల్గీలు మరియు జి.నర్సింహులు & ఇతరుల డబుల్ స్టోరీ. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ ఖమర్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి. CERSAI ID: 400072366697**
2. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోని పుత్లిబౌలిలో 'అభినందన్ టవర్' లోని నాల్గవ అంతస్తు, ఫ్లాట్ బేరింగ్ నంబర్.5-1-434,497,498/ఫ్లాట్ నం. 408/4F, మున్సిపల్ నంబర్లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1- 498,5-1-498/1, 5-1-498/2, 5-1 498/3, 5-1-498/5, 5-1-434, 5-1-434/1 మరియు 5-1-434/2, బిల్ట్ అప్ ఏరియా 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో (ఒక కార్ పార్కింగ్ ఉన్న సాధారణ ప్రాంతాలతో సహా), మొత్తం 928.00 చదరపు గజాల విస్తీర్ణంలో 27.4 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో పాటు మరియు సరిహద్దులో: **(PTIN నం.1140526279) ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నం. 407, పశ్చిమం: ఫ్లాట్ నం. 405. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: మధుమతికి చెందిన ముల్గీలు. దక్షిణం: జామ్ బాగ్‌కు పబ్లిక్ రోడ్. తూర్పు: రాజా ధనరాజ్ గిరి ముల్గీలు, పశ్చిమం: ముల్గీలు మరియు జి.నర్సింహులు & ఇతరుల డబుల్ స్టోరీ. CERSAI ID: 400072367087. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ ఖమర్ అహ్మద్ ఖురేషి తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషి.**

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) కింద ఈ నోటీసు ప్రకారం పైన పేర్కొన్న వ్యక్తులు మీరు చెల్లించాల్సిన మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులతో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపుతిరిగి చెల్లించకపోతే, మేము చట్టంలోని సెక్షన్ 13 (4) కింద ఉన్న అన్ని లేదా ఏదైనా హక్కులను వినియోగించుకుంటాము. అంతేకాకుండా, షెడ్యూల్‌లో పేర్కొన్న ఏదైనా సెక్యూర్డ్ ఆస్తులతో మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగానైనా వ్యవహరించకుండా మీరు ఇందుమూలంగా నిరోధించబడ్డారు. ఇది సబ్జెక్ట్ చట్టం మరియు/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద మాకు అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు మీ దృష్టి పై దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.. బ్రాంచ్ రికార్డ్‌లో మీ చివరిగా తెలిసిన చిరునామా అందుబాటులో ఉన్నందున రిజిస్టర్డ్ పోస్ట్ Ack ద్వారా మీకు డిమాండ్ నోటీసు కూడా జారీ చేయబడింది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 15-07-2025

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



### Canara Bank

A Government of India Undertaking / सिंडिकेट Syndicate

ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/ఏ,
ప్లాట్ నం.85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం. 040-27725283

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం) **అనుబంధం -IV [రూల్-8(1)]**

**టు, రుణగ్రహీత(లు) / హామీదారు(లు): 1) శ్రీ దాస సాయి సాద్విక్ తండ్రి శ్రీ. దాస శ్రీనివాసులు** నివాసం ఇం.నం. 12-1-493/ఎ/7/4, ప్లాట్ నెం.9, సర్వే నం. 1/11 దైబాగ్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ - 500067 **2) శ్రీ దాస శ్రీనివాసులు తండ్రి దాస రామస్వామి** నివాసం ఇం.నం. . 12-1-493/ఎ/7/4, ప్లాట్ నెం.9, సర్వే నం. 1/11 దైబాగ్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ - 500067. 3) **శ్రీమతి దాస లత భర్త శ్రీ దాస శ్రీనివాసులు** నివాసం ఇం.నం. 12-1-493//ఎ/7/4, ప్లాట్ నెం. 9, సర్వే నం. 1/11 దైబాగ్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ -500067.
సర్/మేడమ్,
అయితే: కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇకపై "యాక్ట్" అని సూచిస్తారు) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో కలిపి సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **రుణగ్రహీతలు 1) శ్రీ దాస సాయి సాద్విక్, 2) శ్రీ దాస శ్రీనివాసులు మరియు 3) శ్రీమతి దాస లత** నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ. 20,36,857/. (రూపాయలు ఇరవై లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 14.05.2025న డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. మరియు ఈ చట్టంలోని సెక్షన్ 13 (4) రూల్ 8 & 9 కింద అతనికి / ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **జూలై 22, 2025న** స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు కెనరా బ్యాంక్ కు రావాల్సిన **రూ. 21,23,252/ (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై మూడు వేల రెండు వందల యాభై రెండు మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్‌ను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

**స్థిరాస్తి యొక్క వివరణ:** హైదరాబాద్, ఆసిఫ్ నగర్, దైబాగ్ వద్ద సర్వే నం. నెం.1/11, ప్లాట్ నంబర్ 9లోని 102.66 చదరపు గజాల విస్తీర్ణంలో లో నిర్మించబడిన నివాస గృహం నంబర్ 12- 1-493/N4/4 యావత్తు. మరియు సరిహద్దు: ఉత్తరం:10' వెడల్పు గల సిసి రోడ్డు, దక్షిణం :: ప్లాట్ నెం. 38లో పొరుగువారి ఇల్లు :: తూర్పు:: పొరుగువారి ఇల్లు నెం.12-1-493/A/1/4, పశ్చిమం :: పొరుగువారి ఇల్లు నెం.12-1-493/A/11/5/A. **CERSAI అస్సెట్ ఐడి: 200056717510 సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400056372578. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి దాస లత & శ్రీనివాసులు**

ప్రదేశం: హైదరాబాద్, తేది: 22-07-2025

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



### Canara Bank

A Government of India Undertaking / सिंडिकेट Syndicate

ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/ఏ,
ప్లాట్ నం.85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం. 040-27725283

Ref No. 13(8)/2752/ARMB-HYD/2025-26/SILUVERU SAIRAHUL Date: 24/07/2025

**రుణగ్రహీత/గ్యారంటర్లు/తనఖాదారునికి:**
**సెక్షన్ 13 (8) కింద విముక్తి నోటీసు**

**1.శ్రీ. సిలువేరు సాయి రాహుల్** ఇం.నం. 17-36/ఎ సరోజ ని దేవి రోడ్ నర్సంపేట తెలంగాణ- 506132. మొబైల్ నెం: 9949194274 **(రుణగ్రహీత) 2. శ్రీ సిలువేరు రవీందర్** ఇం.నం. 17-36/ఎ, సరోజిని దేవి రోడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర, నర్సంపేట్, తెలంగాణ- 506132. మొబైల్ నెం: 9949194274 **(సహ-రుణగ్రహీత)**
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు**
దిగువ సంతకందారు కెనరా బ్యాంక్, అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్ (ఇకపై సెక్యూర్డ్ క్రెడిటర్ అని సూచిస్తారు) యొక్క అధీకృత అధికారిగా నియమించబడ్డారు. ఈ చట్టం కింద, SARFAESI నిబంధనలలోని నిబంధన 8(6)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(8) కింద, మీ అందరికీ ఈ నోటీసును జారీ చేస్తున్నాను:
మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటార్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద, రుణగ్రహీత/సంస్థ **శ్రీ సిలువేరు సాయి రాహుల్ తండ్రి సిలువేరు రవీందర్** (రుణగ్రహీత/తనఖాదారు/ ఖాతాదారు పేరు), తనఖాదారు మరియు హామీదారులు (పైన పేర్కొన్న పేర్లు) చెల్లించాల్సిన **రూ. 27,34,830.45/. (రూపాయలు ఇరవై ఏడు లక్షల ముప్పై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై నలభై ఐదు పైసలు మాత్రమే) 02.01.2025 నాటికి మరియు దానిపై పేర్కొన్న వడ్డీని ఆ నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని 04.01.2025న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**
పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) విఫలమైనందున, చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి **17.03.2025 నాటి పొజిషన్ నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనం చేసుకున్నారు. చట్టం ప్రకారం 21.03.2025న మన తెలంగాణ (తెలుగు) & మెట్రో ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో స్వాధీన నోటీసును ప్రచురించారు.**
సర్ఫేసి చట్టం, 2002 మరియు సర్ఫేసి నిబంధనలలోని నియమం 8(6) నిబంధనలకు అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన 30 రోజులలోపు, **రూ. 27,27,835.68/-** (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల ముప్పై ఐదు అరవై ఎనిమిది పైసలు మాత్రమే) 24.07.2025 నాటికి, తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులను పూర్తిగా కలిపి, చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు చివరి అవకాశం ఇవ్వబడింది. అలా చేయకపోతే, సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న కింది పద్ధతుల్లో ఒకదాన్ని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది:
i. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా; లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడిన తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అర్హులు, అలా చేయకపోతే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.

**తనఖా పెట్టిన ఆస్తుల వివరణ::** నర్సంపేట్ రెవెన్యూ గ్రామం మరియు నర్సంపేట్ మున్సిపాలిటీ పరిమితుల్లో, తెలంగాణ-506132 వద్ద డోర్ నెం.18-269,18-269/1 (కొత్త) 18-96 (పాతది) ఉన్న సర్వే నం..319లోని 288.88 చదరపు గజాలు లేదా 241.54 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్ యావత్తు సరిహద్దులు:-తూర్పు: 10 అడుగుల వెడల్పు గల లేన్, పశ్చిమం: పి.జనార్ధన్ ప్లాట్, ఉత్తరం: సిలువేరు.భాగ్యలక్ష్మి ప్లాట్, దక్షిణం: విక్రేత సిలువేరు.ద్రోణాచారి ప్లాట్. సెర్సాయ్ వివరాలు: Asst. ఐడి:200057998245 సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి:400057561441 **శ్రీ సిలువేరు సాయి రాహుల్ తండ్రి సిలువేరు రవీందర్**
**ఇది సెక్యూర్డ్ క్రెడిటార్‌కు సబ్జెక్ట్ చట్టం/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.**

తేది: 24-07-2025 ప్రదేశం: హైదరాబాద్,

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది

## బీసీల బిల్లు కాదు ముస్లింల బిల్లు : బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప

## కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ ముఖ్యమంత్రి ని ప్రకటించాలని డిమాండ్


చౌటుప్పల్ జూలై 24 (సాక్ష్యం )
కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది బీసీ బిల్లు కాదని అది ముస్లింల బిల్లు అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప ఆరోపించారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని ఎన్ హెచ్ 9 హోటల్లో బిజెపి మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ కు బిజెపి వ్యతిరేకం కాదని స్వాగతిస్తుందని , ధైర్యం ఉంటే కాంగ్రెస్ పార్టీ బిసి ముఖ్యమంత్రి ని ప్రకటించాలని బీజేపీ నాయకులు సంగప్ప అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇప్పుడు మాట తప్పి మైనారిటీ ముస్లింలను 10 శాతం కలిపి బిసి రిజర్వేషన్ బిల్లు రూపొందించింది.



కామారెడ్డి కేంద్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేస్తామని దీన్ని చూస్తుంటే ఇది బీసీల బిల్లు కాదని ముస్లింల బిల్లు అని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. మత పరమైన రిజర్వేషన్లు జోడిస్తే రాజ్యాంగం ప్రకారం నిలబడదనీ సెక్షన్ 285 సవరణ చేసి పంపితే బిల్ అమలు జరుగుతుందని తెలిపారు. రాజ్యాంగ ప్రకారం చట్టపరమైన బిల్లు చేయకుండా బీసీ బిల్లును బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 27 మంది బీసీలను కేంద్ర మంత్రులు చేసి, మూడు దఫాలుగా బీసీ వ్యక్తి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేసిన చరిత్ర బిజెపి పార్టీ అని అన్నారు. అలాగే ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ బిసి ముఖ్యమంత్రి నీ ప్రకటించిందని, ధైర్యం ఉంటే కాంగ్రెస్ పార్టీ బిసి ముఖ్య మంత్రిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం బిసి రిజర్వేషన్ చేసే వరకు బీజేపీ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, జిల్లా నాయకులు రమణగోని శంకర్, నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఊడుగు వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ జూలై 24 (సాక్ష్యం )
భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ ,మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏర్పాటు







చేసిన కేక్ ను కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో బాలింతలు,రోగులకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బి ఆర్ టి యు నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్వర్ రెడ్డి, అల్మాసిపేట కృష్ణ, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్ మునుకుంట్ల నరసింహ, అతహర్ పాషా ,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ఆరుట్ల లింగస్వామి, బాతురాజు యాదయ్య, గంగాదేవి రమేష్, నీల శేఖర్, బాలరాజు ,శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరబండ గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మామిడి రామారావు ఖర్చులతో చిన్నారులకు చెక్కుల అందజేత**

కోదాడ జులై 24 (సాక్ష్యం)
కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆరెస్ పార్టీ నాయుకుడు మామిడి రామారావు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి





ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరయ్యారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కోమరబండలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా జులై నేలలో జన్మించిన 12మంది చిన్నారులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేసి చెక్కుల్ని అందజేశారు. బీఆరెస్ పార్టీ నాయకులు మామిడి రామారావు తన సొంత డబ్బులతో చిన్నారులకు చెక్కులను అందజేసిన్నదుకు కేటీఆర్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. రానున్న రోజుల్లో కేటీఆర్ ముఖ్యమంత్రి కావడంతో ఖాయమన్నారు. ముందుగా కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు గ్రామస్తులకు కేక్ పంచిపెట్టారు. నాయకులు సత్తిబాబు, అలవాల వెంకట్, మేదర్ లలిత , నయీం, కందుల చంద్రశేఖర్, అనంతు సైదయ్య, ఇమ్రాన్, సీతయ్య, కె వీరబాబు, వెంకటనారాయణ, నాగులు, నరేష్, అరుణ్, గోపి పాల్గొన్నారు.

## సౌమ్య విద్యామందిర్ లో గోరింటాకు వేడుకలు

చిట్యాల జులై 24(సాక్ష్యం):
ఆషాడ మాసం ముగింపు సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో గురువారం గోరింటాకు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు గౌరీదేవి పూజతో పాటు మైదాకు చెట్టు, రోలుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సహజసిద్ధమైన గోరింటాకు ఆకులను రోట్లో వేసి మెత్తగా నూరి పాటలు పాడుతూ ఒకరి చేతులకు మరొకరు విభిన్న ఆకృతులలో గోరింటాకును అలంకరించుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ గౌరీదేవికి ప్రీతిపాత్రమైన గోరింటాకును ఈ నెలలో ఒక్కసారైనా పెట్టుకోవడం సనాతన ధర్మంలో ఆచారంగా వస్తుందన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య అనుబంధం మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, మునుకుంట్ల వేణు, కోనేటి యాదగిరి, పొలిమేర మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభం

## నకిరేకల్ లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నకిరేకల్, జులై 24(సాక్ష్యం):
తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన





నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలో గల కనకదుర్గ దేవాలయం నందు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణంలోని సువర్ణ గార్డెన్స్ నందు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన రక్తదానం చేసిన అనంతరం కేక్ కట్ చేసి నకిరేకల్ నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బిఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండాలని సూచించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా ఇంకా గ్రామాల్లో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరగడం లేదని విమర్శించారు, కాంగ్రెస్ సర్కార్ బిఆర్ఎస్ నాయకులపై కక్ష్యగట్టి కేసులు పెడుతున్నారని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో రాజకీయ కోణంలో కుట్రలకు తెరలేపారని ధ్వజమెత్తారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. బిసి బిల్లు అనేది మోసపూరిత హామీ తప్పా అమలుకు నోచుకొదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలతో గద్దెనెక్కారని, ఆ హామీలను అమలు పరిచే వరకు ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని హెచ్చరించారు. శిలాఫలకాలపై పేర్లను తొలగించి, ధ్వంసం చేసినంత మాత్రానా చేసిన అభివృద్ధినీ తుడపలేరని ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. రాజకీయ కుట్రలతో సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటం కాకుండా దమ్ముంటే నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకురావాలనీ, కాంగ్రెస్ నాయకులు శిలాఫలకాలను ధ్వంసం చేయడం కాదని అభివృద్ధిలో పోటీపడాలని సవాల్ విసిరారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, కన్నెబోయిన బలరాం యాదవ్, చిట్యాల, రామన్నపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య, పోష బోయిన మల్లేశం, చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, దేవరపల్లి సత్తిరెడ్డి, ఈసం బాబు, పంతంగి మధనాచారి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, మర్రి జలంధర్ రెడ్డి, నాయకులు కొలను సతీష్ గౌడ్, సుంకరి యాదగిరి, రాచకొండ కృష్ణయ్య, మెండే సైదులు, మర్ల రామ్ రెడ్డి, ఆరూరి శ్రీశైలం, రుద్రారపు భిక్షం, చిత్రగంటి ప్రవీణ్, ఆగు అశోక్, బొబ్బలి శివ శంకర్ రెడ్డి, బోలుగూరి సైదులు, ఆవుల ఆనంద్, జోగు శ్రీకాంత్, మిర్యాల మల్లేష్, పాల పరమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలి - డీఈవో బిక్షపతి

చిట్యాల జులై 24 (సాక్ష్యం)
విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. చిట్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరంకి సంబంధించి ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి పాల్గొని మాట్లాడారు. 1-5 వతరగతి విద్యార్థుల వరకు లైబ్రరీ పీరియడ్ ను కేటాయించి విద్యార్థుల్లో అక్షర గుర్తింపు, ధ్వని గుర్తింపు, ధరళంగా చదువుకునే



సామర్థ్యాన్ని పెంచాలని తెలియజేశారు. అదేవిధంగా నాస్ సర్వే 2024 లో మూడో తరగతి చదివే విద్యార్థులకు కనీస సామర్థ్యాలు తక్కువ స్థాయిలో ఉన్నాయని, రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఆరో స్థానంలో ఉన్నదని ఈ విద్యా సంవత్సరంలో ఎఫ్ ఎల్ ఎం కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించి పిల్లల్లో భాషలలో ధరళంగా సామర్థ్యాన్ని, గణితంలో చతుర్విధ ప్రక్రియలు సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎఫ్ ఎల్ ఎం అబ్జర్వ్ వారు శ్రీధరాచార్యులు, ఎంఈవో సైదా నాయక్ గారు, చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం మాధవి, గుండ్రాంపల్లి కాంప్లెక్స్ హెచ్.ఎం వెంకట రెడ్డి, ఆర్పీలు అశోక్ రెడ్డి, అంజయ్య, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్

నల్లగొండ జులై 24 (సాక్ష్యం)
నల్గొండ జిల్లాలోని మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. మూసి ప్రాజెక్ట్‌కు ఎగువ నుండి నిరంతరంగా నీరు వచ్చి చేరుతున్నందున ఈ నెల 25 న ఉదయం 8 గంటలకు మూసి ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్లు



తెలిపారు. అందువల్ల మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రస్తుతం మూసీ నదిలోకి 1427 క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతున్నదని, ఈ నేపథ్యంలో, రిజర్వాయర్ నీటిమట్టం 645.00 అడుగుల పూర్తి స్థాయికి బదులుగా, 643.00 అడుగుల వద్ద నిర్వహించడానికి నేడు ఉదయం మూసి ప్రాజెక్ట్ క్రెస్ట్ గేట్లను ఎత్తి 1260 క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల నల్గొండ జిల్లాలలోని మూసి నది పొడవునా ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నదిలోకి మనుషులను, పశువులను పంపవద్దని కోరారు. ముఖ్యంగా జిల్లాలోని కేతేపల్లి, మాడుగులపల్లి, మిర్యాలగూడ మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల లో వైద్య శిబిరం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24 (సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 60 మంది విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా హాస్టల్ లో ఉన్న వంట శాల, స్టోర్, రూమ్, డైనింగ్ హాల్ పరిసరాలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న పల్లె దవాఖాన సిబ్బంది సిరి, సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యలు , ఏ ,ఎన్, ఎం ,ఎస్, ఝాన్సీ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు



# అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు!

**భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం!!**

**భక్తులకు అన్నదానం నిర్వహించిన స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప రాణి కుటుంబసభ్యులు!!!**

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:
దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే





ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హోవనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. అమ్మవారి ప్రత్యేక పూజలలో బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప దంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు, ఏఏఏ పబ్బ స్వరూప రాణి,రమేష్ గుప్త కుటుంబసభ్యులు అన్నదానం.. ఏఏఏ అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప, పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల గ్రామస్తులు, మరియు శ్రీ భగలాముఖి శక్తిపీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ ను సన్మానించిన జంగా రాఘవరెడ్డి

వరంగల్ జులై 24 ( సాక్ష్యం న్యూస్ ) :
సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలను రచనలను రచించిన వ్యక్తీ డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ అని తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా



రాఘవ రెడ్డి కొనియాడారు. కాజిపేట మండలం మడికొండకు చెందిన కాకతీయ యూనివర్సిటీ, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ తాను రచించిన విశ్వవీణ కవిత సంపుటిని తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ని కలిసి అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ ను జంగా రాఘవ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ది వెంకటయ్య ప్రసిద్ధ కవిగా తెలుగు సాహిత్య లోకంలో తనదిన ముద్ర వేసుకున్నారని, స్పందన కళానికేతన్ సంస్థను స్థాపించి సాహిత్య కార్యక్రమాల్ని సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలని రచించిన పెద్ది వెంకటయ్య గౌడ్ ను సన్మానించడం ఆనందంగా ఉందని ఇలాంటి రచనలు మరెన్నో రచించాలని కోరుతూ వారికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, యాదవ రెడ్డి, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేర్ టేకర్ ని వీధులోకి తీసుకోవాలి

నారాయణఖేడ్ జూలై 24( సాక్ష్యం న్యూస్ )
నాగలిగితే మండలం కర్సగుత్తి మోడల్ స్కూల్ సంబంధించిన హాస్టల్ కేర్ టేకర్ ని వీధిలోకి తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయాల్లో డిఎవో అనిత మేడం కి వినపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నాగల్ గిద్ధ మండలం మోర్గి గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ సంబంధిత హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ అయిందని కెర్ టెకర్ ను సస్పెండ్ చెయ్యడం జరిగింది ఫుడ్ పాయిజన్ కారణం చెప్పుతు



మరియు 24 గంటలు డ్యూటీలు ఉండటం లేదని సస్పెండ్ చేయడం జరిగింది అసలు కారణం 24 గంటలు అంటే వాచ్మెన్ నాలుగు రోజులు కేర్ టేకర్ నాలుగు రోజులు డ్యూటీ చేయాలని ఎస్ ఓ రాజెశ్వరి మేడం ఇద్దరి మధ్య ఒప్పందం చేయడం జరిగింది దీంతో వాచ్మెన్ ని కూడా సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉంది కదా ఒకరిని మాత్రమే ఎందుకు సస్పెండ్ చేస్తారు ఇది సరైంది కాదు ఎస్ ఓ మేడం వారానికి రెండుసార్లు కూడా రాకపోవడం అలాగే చికెన్ సమయానికి తీసుకురాకపోవడం ఫుడ్ పాయిజన్ అయిన రోజు చికెన్ బాగాలేదని రిటర్న్ తీసుకెళ్లని చికెన్ కాంట్రాక్టర్ కి చెప్పిన తీసుకెళ్లలేదని దీంతో అదే నేను పై అధికారులకు విషయం చెప్పకుండా వర్కర్స్ అందరూ కలిసి చికెన్ కర్రీ చేయడంతో ఫుడ్ పాయిజన్ అయింది దింతో ఒకరిపైనే వేటు వేయడం సరైంది కాదని అలాంటప్పుడు ఇద్దరు వాచ్మెన్లు అవసరం ఉంటే ఒకరితో నడిపిస్తున్నారు ముగ్గురు వంట వర్కర్స్ అవసరం ఉంటే ఇద్దరితోని వంట చేస్తున్న పరిస్థితి ఉంది గతంలో ముగ్గురు వంట వర్కర్స్ ఉండడంతో సరిగా జీతాలు ఇవ్వకపోవడంతో మానేసిన పరిస్థితి ఉంది దీంతో కొత్తగా ఇద్దరినీ వంట వర్కర్ల గా నియమించి కొనసాగిస్తున్నారు వారికి పై నుండి ఎలాంటి ఉత్తర్వులు రాలేవు ప్రస్తుతం వారిని కూడా తీసివేయడం జరిగింది ఇది సరైంది కాదు కాబట్టి వంట వర్కర్స్ లను మళ్ళీ తిసుకుకోవాలి ఏస్ ఓ మేడం సరిగా రాకపోవడం దీంతో కేర్ టేకర్ యో విద్యార్థులను మంచి చెడులు చూసుకుంటుందని విద్యార్థులే చెప్పుకొచ్చారు మా కేర్ టేకర్ మాకు కావాలని విద్యార్థులు కోరుకుంటున్నారు కావున సస్పెండ్ చేసిన కేర్ టేకర్ ని వీధుల్లోకి తీసుకోవాలని అన్నారు సిఐటియు నాయకులు సతీష్ రాఘు ఉన్నారు.

## గిరిజన తాండలో జరిగిన వీధి కుక్కల దాడిపై విచారణ.!!

సాక్ష్యం న్యూస్,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని గిరిజన తండా అయిన రుప్ల



తండాలో జరిగిన వీధి కుక్కల దాడిలో మూడేళ్ల వయసుగల చిన్నారుడు నితిన్ మరణించాడు. మరియు 25 మంది గాయపడిన ఘటనపై అక్షర విజేత పత్రిక మరియు ఇతర పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి. మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు పశు వైద్య సిబ్బంది, రుప్లతాండాలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పి హెచ్ సి వైద్యురాలు సాయి సౌమ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కుక్కల దాడిలో చనిపోతే చైల్డ్ డెత్ఎడిటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం తండావాసులతో మాట్లాడి కుక్కల దాడి వివరాలను నమోదు చేసుకున్నారు. జిల్లా ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు అని రుప్లతాండవాసులు కోరారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

### కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం: ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్

సాక్ష్యం న్యూస్ జులై 24
దంతాలపల్లి ప్రతినిధి
పేదల భవితవ్యాన్ని మెరుగుపరచే పాలన అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పేర్కొన్నారు.దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో



నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత 11 ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆర్తిగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కళ్లలో ఆనందాన్ని నింపినది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. ప్రజా సంక్షేమ పాలనకు ఇది ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలానికి చెందిన 2,606 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఇంకా కార్డులు పొందని వారు మీ సేవా కేంద్రాలు లేదా తహసీల్దార్ కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే సూచన ఇచ్చారు.ప్రత్యేకంగా మహిళల హక్కులకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతీ సంక్షేమ పథకాన్ని వారి పేర్ల మీద అమలు చేస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకతగా ఆయన వివరించారు. పేదల సంక్షేమానికి మాత్రమే కాదు,



వ్యవసాయ రంగానికి కూడా ప్రభుత్వం నిండు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.
21 కోట్ల పంట రుణ మాఫీ, రైతు భరోసా,సన్న బియ్యం ఉచిత పంపిణీ, సన్నలకు బోనస్ వంటి అనేక పథకాల ద్వారా పేద ప్రజలకు నిజమైన బలమిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వివరించారు.ప్రతిపక్షాలు ఆచితూచి విమర్శలు చేయాలని,వారి కళ్ళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల మధ్యన కూడా సంక్షేమాన్ని త్యాగం చేయని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి, ఎంపీవో అప్సర్ పాషా, ఏఎంసి వైస్ చైర్మన్ మరియు దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్,జిల్లా నేతలు,మండల నాయకులు,యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ నాగులపల్లి రహదారి పరిస్థితిపై నాయకుల ఆందోళ

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని



కోనాపూర్ నాగులపల్లి మధ్య ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి గుంతలతో నిండిపోయి ప్రజలకు నరకాన్ని తలపిస్తోంది. ఇది ఇక కేవలం రహదారి సమస్య కాదు ఇది గ్రామాల ఆరోగ్యం విద్య, వ్యవసాయం రవాణాఅనేక జీవనాధారాలపై ప్రభావం చూపుతున్న సర్వసాధారణ ప్రజల హక్కుల పై దాడి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు గట్టి హెచ్చరిక ఇంతటి దయనీయ పరిస్థితిలో ప్రజలు బతుకుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అంటే ఇది ప్రభుత్వ పరిపాలన వైఫల్యం. ప్రసవ వేదనలో ఉన్న మహిళకైనా అంబులెన్స్ అందని స్థితి దేశంలో ఏ మూలా ఉన్నా అది మనం మన దేశ పరాజయం అని భావించాలి. ఎత్తున ఉద్యమానికి దిగడం ఖాయం. ఈ సందర్భంగా టీ. ఎస్. ఎసేభు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్నారు విద్యార్థులు మూడు కిలోమీటర్ల దూరం పాడైన మార్గంలో నడవడం వృద్ధులు ఆసుపత్రికైనా వెళ్లలేని దుస్థితి అంటే ఇది పాలకులకు మానవతా విలువలే లేవన్న అర్థం. రైతుల పంటలు మార్కెట్‌కు రవాణా చేయలేక నష్టాల బారిన పడుతున్న దశలో, ప్రభుత్వం చేతులెత్తేయడం అర్థరహితమైంది. ఇది చిన్న ఉద్యమం కాదు ప్రజల జీవన నిధిపై పోరాటం. ఇక మేము మౌనంగా ఉండం అన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలుఅత్యవసర సేవలకు వాహనాలు రాకపోవడం విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడటం రైతులు పంటలు విక్రయించలేక నష్టపోవడం వృద్ధులు

తక్షణమే రహదారి నిర్మాణం ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి పెద్ద

మహిళలునడిచే పరిస్థితి లేకపోవడంబస్సులు, ఆటోలు నిలిచిపోయి ప్రజలు కఠిన జీవితం గడపడం ప్రజల డిమాండ్లు స్పష్టం కోనాపూర్ నాగులపల్లి రహదారిని తక్షణమే పూర్తిగా అభివృద్ధి చేయాలి ప్రతి వాహనానికి నడిచే స్థాయిలో బహుళ ప్రయోజన రహదారిగా మార్చాలి. గ్రామస్తుల రవాణా సౌలభ్యం కోసం బస్సు, అంబులెన్స్, స్కూల్ బస్సుల నడకకు మార్గం కల్పించాలి. వ్యవసాయ రవాణాకు



ప్రత్యేక ప్రణాళిక తీసుకురావాలి ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు ఈ రహదారి అభివృద్ధి చేయాలి. ప్రభుత్వం మౌనంగా కొనసాగితే, ఇది ప్రజలపై మోసం చేసినట్టే. నేడు రోడ్డే లేదురేపటికి వోట్లుకైనా రావాల్సి వస్తుంది. అంతకంటే ముందు స్పందించకపోతే, రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలంతా పోరాట బాట పడతారు. దీనికి పూర్తి బాధ్యత పాలకులదే అవుతుంది అని డీ. కుమార్ మరియు టీ. ఎస్. ఎభు గట్టిగా హెచ్చరిస్తున్నారు.

## యూరియా జిల్లాకు సరిపడా అందుబాటులో ఉంది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జులై24 ( సాక్ష్యం న్యూస్ ) :
జిల్లాలో యూరియా పంపిణీ మరియు



మిడ్డేమిల్స్ లో పిల్లలకు మేను ప్రకారంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేరా అనే దానిపై నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ సోసైటీ, మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , రుద్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోల్లోని పల్లె లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. నల్లబెల్లి మండలంలో అదనంగా సోసైటి సెంటర్లు ప్రారంభించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు గుండ్లపహాడ్ లో ప్రారంభించిన సెంటరు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాను ఎకరానికి ఒక బస్తా మాత్రమే వేయాలని, ఎక్కువగా యూరియా వేసినట్లు అయితే యూరియా నత్రజని శాతం తగ్గుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు మీరు పండించే పంటలలో మెలుకువలు చెప్పుటకు ప్రతి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకి సరిపడ యూరియా అందుబాటులో ఉందని,ఎవరు ఆధైర్య పడకూడదని ,యూరియా ఎక్కువగా నిలువలు ఉండకూడదని, ఇంట్లో నిలువ చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని , అదే కాకుండా యూరియా నత్రజని శాతం తగ్గి పోతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటలో ప్రభుత్వ పాఠశాలల పని తీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనికి చేశారు. ఈ తనిఖీలో గుండ్లపహాడ్ ప్రైమరీ స్కూల్ పరిశీలించి వర్షాకాలంలో శుభ్రత పరిశుభ్రత పాటించాల్సిందిగా పిల్లలకు సూచించారు. రుద్రాగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్



క్లాస్ రూమ్ లను , కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు. అక్కడి విద్యార్థుల విద్య బోధన ఎలా ఉంది అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల మేధా శక్తిని పరిశీలించుటకై హిందీ,తెలుగు ఇంగ్లీష్ ను పిల్లలతో చదివింది వారి ప్రజ్ఞను గుర్తించి వారికి కంపాస్ బాక్స్ ను గిఫ్ట్ గా అందించారు. అందుకు పిల్లలు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు చెప్పగా...పిల్లల్లోని ఆనందాన్ని చూసి ఇలాంగే గుడ్ మార్క్స్ తెచ్చుకుంటే మీకు మంచి మంచి గిఫ్ట్స్ వస్తాయని పిల్లల్లో ఉత్సాహాన్ని నింపారు. పిల్లల చదువు లో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేలా ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపయోగించి) డిజిటల్ క్లాసుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుకు, టీచర్లకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి బి రజిత వ్యవసాయ విస్తరణ అధికారులు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర, తదితరులు ఈ సందర్శనలో ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

### ఓబీసీ మోర్చా జాతీయ నాయకులు వనాల శ్రీరాములు

ఖానాపురం జులై24 ( సాక్ష్యం న్యూస్ ) :
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో విజయాన్ని సాధించి సత్తా చాటాలని ఓబీసీ మోర్చా జాతీయ నాయకులు వనాల శ్రీరాములు అన్నారు. బీజేపీ ఖానాపురం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా హజరైన మాజీ శాసనసభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ నాయకులు వనాల శ్రీరాములు ,బన్న ప్రభాకర్ లు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉందని ,అందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ



ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే నన్నారు. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి బూత్ కమిటీని పటిష్టంగా వేసి గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ ప్రధాన కార్యదర్శులు కలకోటి సహదేవ్ అనుబత్తుల విజయ్ ఉపాధ్యక్షులు మండవ నరేష్ కోడింయల యాకస్వామి గోలి అరవింద్ రెడ్డి సీనియర్ నాయకులు లింగాబతుల యాకసాయన్న కొరిటాల శ్రీనివాస్ సామ మల్లా రెడ్డి బెల్లం రాజేందర్ నార్లపురం పాపయ్య శీలం రాములు రాపాక వెంకట నర్సయ్య షేక్ ఖలీల్ బానోతు అనిల్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలి ఎమ్మెల్యే బండారి.. కార్పొరేటర్ బన్నాల

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 24:
చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి



కార్యనిర్వహక అధ్యక్షులు కేటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు మాజీ హెూం మంత్రి ముఖ్య అతిథులుగా విచ్చేసి చిలక నగర్ డివిజన్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.హ్యాపీ బర్డే కేటీఆర్, లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ స్వీట్లు పంచుకొని ఇలాంటి బర్డేలు కేటీఆర్ మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు, బాలకృష్ణ, గౌడ్ యాదగిరి, పోచయ్య, ఎండి మహమూద్, ఎండి షఫీ, శ్యామ్, బాలు, బంటి గౌడ్, సాయి గౌడ్ పాల్గొన్నారు.

## ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన

### సృజనాత్మక శక్తిని వెలికితీసేలా ప్రత్యేక దృష్టి
### సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్ ఏర్పాటు
### అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్

విజయవాడ,జూలై24(సాక్ష్యం): సమగ్ర శిక్ష ద్వారా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధనను అందించడంతో పాటు- సృజనాత్మక శక్తిని వెలికితీసేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. స్వరాంధ్ర - 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో ఎ.కొండూరు, రెడ్డిగూడెం, గంపలగూడెంలలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో మైనార్టీ విద్యార్థులతో పాటు బీసీ, ఎస్టీ, ఎస్సీలతో పాటు- విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటు-గా ఫలితాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ద్వారా మూడు దశలలో 29 పాఠశాలలను ఎంపిక చేసుకుని ఐకాన్ స్కూల్స్‌గా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం 6 కోట్ల 72 లక్షల రూపాయలను మంజూరు చేసి రూ.4 కోట్ల 72 లక్షలు నిధులను విడుదల చేయడం జరిగిందని ఇప్పటికే 2 కోట్ల 32 లక్షల రూపాయల పనులను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆయా స్కూల్స్‌లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు- చేసి విద్యార్థులు మెరుగైన పరిశోధనలు చేసేలా, వినూత్న ఆలోచనలను కార్యరూపమిచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్స్ విత్ స్పెషల్ నీడ్ పథకం ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రై సైకిళ్లు, బ్రెయిలీ కిట్లు-, ఎల్బో క్రచ్‌లు, టీఎల్ఎం కిట్లు, వీల్ ఛెయిర్లు, వాకింగ్ స్టిక్‌లు వంటి ఉపకరణాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మికులు, బడిమానిన పిల్లలను గుర్తించి ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించడంద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని.. జిల్లాలో 94 వేల 480 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు జతల స్కూల్ యూనిఫామ్, బెల్ట్, బ్యాగు, బూట్లు-, నోట్ బుక్స్, -టె-క్ట్స్ బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇగ్నైట్ సెల్ సందర్శనలో కలెక్టర్ వెంట సమగ్ర శిక్ష అడిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, సీఎంవో ఎన్. చంద్రశేఖర్, ఏఎంవో ఎస్.అశోక్‌బాబు, అసిస్టెంట్ ఏఎంవో శిరీష, ప్రోగ్రాం ఆఫీసర్ ఏవీవీ ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు రక్షణ

### సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సులు
### టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ

విజయవాడ,జూలై24(సాక్ష్యం): సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. గురువారం విజయవాడ ఆర్ అండ్ బీ బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు- చేసిన పాత్రికేయుల సమావేశంలోమన్నవ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ- ఇన్ ఫ్రాస్టక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ- అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతోపాటు- మోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియ జేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ- నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ- హ్యాకథాన్ ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరు నెలలపాటు- సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ ఇచ్చామని, శిక్షణా కాలంలో నెలకు రూ. 10 వేల స్టయ్ ఫండ్ అందించామన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన 30 మందికి సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. సైబర్ సెక్యూరిటీ- లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ- కంపెనీల్లో అవకాశాలున్నాయన్నారు. సైబర్ నేరగాళ్ల డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటు-న్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిన ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించారన్నారు. 2013 లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ- పాలసీని తీసుకొచ్చిందని దానికి ఏపీటీ-ఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2018 లో ఏపీ సైబర్ సెక్యూరిటీ- ఆపరేషనల్ సెంటర్ (ఆఈఃూక్షఈ) ను ఏర్పాటు- చేశారన్నారు. ఈ సంస్థ ప్రభుత్వ విభాగాలకు సైబర్ సెక్యూరిటీ- ముప్పు రాకుండా నిరంతరం పర్యవేక్షించే ప్రత్యేక కేంద్రమన్నారు. ఏపీటీఎస్ తన సైబర్ సెక్యూరిటీ- ఆడిట్ సేవలను ప్రభుత్వ సెక్టార్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ లోకి కూడా విస్తరించాలని అంతేకాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టు-కున్నామన్నారు. తద్వారా ఏపీకి సైబర్ సెక్యూరిటీ- ఆడిటింగ్ మీద వచ్చే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను సెక్యూర్డ్ డిజిటల్ ఫ్యూచర్ గా నిర్మించడానికి యువతను నడిపించే లక్ష్యంగా ఏపీటీఎస్ పనిచేస్తుందని చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలియజేశారు.ం

## టిడిపి అధ్యక్షుడు పల్లాకు ఊరట

### విశాఖలో భవన నిర్మాణాల కూల్చివేతలో చర్యలు

విశాఖపట్టణం,జూలై24(సాక్ష్యం): టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు ఊరట లభించింది. గాజువాక మెయిన్ రోడ్డులో కమర్షియల్ కాంప్లెక్స్ కూల్చివేతకు బాధ్యులపై వేటు పడింది. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్‌కు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ప్రత్యక్షంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో అప్పటి డిప్యూటీ- సిటీ ప్లానర్ నరేందర్ రెడ్డి, ప్లానింగ్ సూపర్ వైజర్ వరప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వినయ్ ప్రసాద్‌లను సస్పెండ్ చేస్తూ పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే భవన నిర్మాణాల కోసం పల్లా శ్రీనివాస్ అనుమతులు పొందారు. 2021 ఏప్రిల్ 25న అర్ధరాత్రి వేళ జీవీఎంసీ సిబ్బంది వెళ్లి భవనాన్ని కూల్చివేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని పల్లా శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. నోటీసులు ఇవ్వకుండా, నిబంధనలు పాటించకుండా వ్యవహరించారని కేసు వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లా శ్రీనివాస్ కమర్షియల్ బిల్డింగ్ కూల్చివేత ఘటనపై విచారణ జరిగింది. ఏడాది తర్వాత రాజకీయ దురుద్దేశంతో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసినందుకు బాధ్యులైన అధికారులపై వేటు పడింది. అప్పటి జీవీఎంసీ కమిషనర్ సృజన కూడా బాధ్యవహించాల్సిందేనని పల్లా శ్రీనివాస రావు అన్నారు.

# క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

**అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు**

**చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం**

**అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన**

అమరావతి,జూలై24(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమారవతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఏఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉ పయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని అధికారులకు సిఎం ఆదేశాలిచ్చారు. అధునాతన 8 క్యూబినేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకొచ్చిందని చంద్రబాబు తెలియజేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు- అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ



సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉ పకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ -టె-క్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఎపిలో పెట్టుబడుల వెల్లువ

**రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం**

**ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్,ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టబుడులు**

**క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ**

**స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక**

**పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం**

**నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు**

**నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం**

**వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**

అమరావతి,జూలై24(సాక్ష్యం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపింది మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం




తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు-, పట్టణాల్లో రెండు సెంట్లు- ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశంచేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉ ంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందనిసీఎం చంద్రబాబు ఉ ద్ఘాటించారు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, మంత్రుల పనితీరుపై కేబినెట్‌లో చర్చించారు.. గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. నవంబర్‌లో 8 క్యూ.. బిట్ క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరించనున్నట్టు- కేబినెట్‌లో తెలియజేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. దేశంలోనే తొలిసారి అమరావతిలో ఇది ఆవిష్కరిస్తున్నట్టు- వెల్లడించారు.. ఇక, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో.. విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి.. అందుకు నేషనల్ క్వాంటం మిషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వివరాలను మంత్రి పార్థసారిథి మీడియాకు వెల్లడించారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధిపొందాయి. ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా విధానాన్ని రూపొందించాం. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ- సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలికి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో సిఫి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు- చేయనుంది. మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

# మద్యం కేసులో నిజాలు వెలికి తీయాలి

### ఎంతగా అవినీతి జరిగిందో తేల్చాలి
### సిట్ విచారణపై షర్మిల తీవ్ర అసహనం

విజయవాడ,జూలై24(సాక్ష్యం): గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. డిస్టలరీల వద్ద కమిషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు- వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు- అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు.కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు.
రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. చివరకు నాన్ డ్యూటీ- పేమెంట్లు- మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని




చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు- సీఎం చంద్రబాబుకు సూచించారు.
నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల విమర్శించారు.

## 26 నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు

### పెట్టుబడులే లక్ష్యంగా సిఎం పర్యటన

అమరావతి,జూలై24(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు- ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టు-బడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టు-బడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ-, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు.
అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టు-బడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ- కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఎపిలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు. ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టు-బడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టు-బడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ- కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్-టె-క్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**చౌటుప్పల్ జులై 24 (సాక్ష్యం)** చౌటుప్పల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముందుగా వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి ఈ అన్నదాన కార్యక్రమాన్ని మంచి కంటి భాస్కర్ గుప్త, సోమారం సత్తయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, దాచపల్లి ప్రకాష్, నాంపల్లి శ్రీనివాస్, కనకమల్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, కాంశెట్టి వెంకన్న, దాచపల్లి విజయ్, ఊర కృష్ణమూర్తి, దాచపల్లి శ్రీనివాస్, నీల రమేష్, ఉప్పల కృష్ణ, గట్టు ప్రభాకర్, గజ్జల రమేష్, కాంశెట్టి వెంకటేశ్వర్లు, విజయ్, సూర్యనారాయణ, శంకర్, వెంకన్న, దాచపల్లి సుధాకర్, దాచపల్లి రఘు, కటికం ప్రశాంత్, శ్రీనివాస్, సత్యం, గజ్జల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల జులై 24(సాక్ష్యం)** మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిట్యాల పట్టణంలో కనకదుర్గ గుడి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ రవీందర్ పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ఆయన చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ కూరెళ్ళ లింగస్వామి, నాయకులు కోనేటి ఎల్లయ్య, బొబ్బలి శివశంకర్ రెడ్డి, బొలుగురి సైదులు,ఆగు అశోక్ యాదవ్, జిట్ట శేఖర్, ఆవుల ఆనంద్ యాదవ్, కూనూరు శంకర్, గండమల్ల శంకర్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వెలిమినేడు పిహెచ్ సిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ





**చిట్యాల జులై 24(సాక్ష్యం)** నల్లగొండ డిఎమ్ ఎచ్ ఒ డా.పుట్ల శ్రీనివాస్ వెలిమినేడు పిహెచ్ సిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పిఎచ్ సి లోని ల్యాబ్, ఫార్మసీ, ఓపి రిజిస్టర్ లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేసారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రతి రికార్డు జాగ్రత్తగా నమోదు చేయాలని హెచ్చరించారు. అనంతరం పిహెచ్ సి డాక్టర్ యు.నర్సింహా తో సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ తో మాట్లాడుతూ వర్షా కాలంలో జగ్రత్తగా ఉండాలని దోమలతో వచ్చే జ్వరాల విషయంలో అప్రమత్తంగా ఉంటూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**చిట్యాల జులై 24 ( సాక్ష్యం)** చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో బందారు మధు అనారోగ్యంతో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన చెక్కును మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ అందజేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మండలంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఏడు వెంటనే ఇప్పించడం జరుగుతుందని. సీఎం రిలీఫ్ ఫండ్ మండలంలో అన్ని గ్రామాల్లో నిరుపేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ ఎల్లయ్య నాగార్జున యాదగిరి నరసింహ సాగర్ల యాదయ్య కాటన్ వెంకన్న గదిగల శంకరయ్య కొండకింది వెంకటరెడ్డి ఐతరాజు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### జనహృదయనేత కేటీఆర్ జన్మదినం సందర్భంగా
## బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** జనం మెచ్చిన నేత, జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకుడు. అణువణువునా చైతన్యం అడుగడుగునా పోరాటం పదేళ్లలో తెలంగాణ ప్రగతిని పరుగులు పెట్టించిన యువ సారథ్యం. నవతరానికి మార్గదర్శి బంగారు తెలంగాణ దిక్సూచి యంగ్ డైనమిక్ లీడర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో భగలాముఖి శక్తిపీఠం పురోహితులు శాస్తుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పీఎంజియువసేన ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పి ఎం జి యువసేన సభ్యులు మాట్లాడుతూ శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దయవల్ల బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నత పదవులు పొందాలని, ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మా కామాఖ్య అమ్మవారి
## దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట జులై 24 (సాక్ష్యం న్యూస్ ) :** అస్సాం రాష్ట్రం గుహవాటిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మా కామాఖ్య అమ్మవారి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు ఘనమైన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.



### నల్లబండగూడెం సాయి
## మందిరంలో పూజలు, అన్నదానం

చైర్మన్ నల్లపాటి నరసింహారావు, దాత గంట సత్యనారాయణ





**కోదాడ జులై 24 :** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో గంటా సత్యనారాయణ భారతి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ ప్రతి గురువారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానానికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం దాత గంట సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముంద్ర రంగారావు, ఏదులాపురం శ్రీనివాస్ రావు, శరబయ్య, అర్చకులు సాయి శర్మ, కోళ్లూరి శేషు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మాజీ ఎంపీపీ కవితారెడ్డి,
బీఆరెస్ పార్టీ మండల కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు



**కోదాడ జులై 24 (సాక్ష్యం)** కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆరెస్ పార్టీ మండల కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల కు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ చింతా కవిత రెడ్డి హాజరై నల్లబండగూడెం సాయి మందిర ఆవరణ లో కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ముందుగా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

### కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర
### జవాన్లకు నివాళులు అర్పిస్తూ రక్తదాతలకు విన్నాపం



**నారాయణఖేడ్ జులై 24( సాక్ష్యం న్యూస్ )** రాయిపల్లి గ్రామంలో మొదటిసారిగా యూత్ ఫర్ హ్యూమానిటీ – రైపల్లి యువత తరుపున కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని 26 జూలై న ఉదయం 9:30 నుండి రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నాము. హృదయ సంబంధిత సమస్యల నివారణకు,కొత్త రక్తం ఏర్పడి వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి అత్యవసర చికిత్సల కొరకు మన రక్తం ఉపయోగపడి మరొకరికి ప్రాణదానం అయ్యే అవకాశం ఉంది.రక్తదానం వల్ల బలహీనం అవుతారు, రోగాలు వస్తాయి అనే అపోహలు తొలగించాలని మా ఈ ప్రయత్నం...స్థలం: రైతు వేదిక రాయిపల్లి, మనూర్ మండలం, సంగారెడ్డి జిల్లా ఉదయం 9:30 గంటల నుంచి 12:30 వరకు. కావున యువకులు, పెద్దలు, రక్తదాతలు అందరూ కూడా ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు జాకీర్ , అమీర్, ఇర్ఫాన్, అసద్, రెహ్మాన్, సాబేర్, జహంగీర్, అలీం, హాశం అలీ, జహీర్, కోరారు.

## సంగారెడ్డిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. కేటీఆర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాజీ సి డి సి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, చింత గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండురంగం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, ఆంజనేయులు, వీరేశం, గోవర్ధన్ రెడ్డి, రషీద్, మజీద్, శ్రవణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చీరెల పంపిణీ





**కోదాడ జులై 24 (సాక్ష్యం)** కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాడు క్లబ్ ఉపాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్ రేణుక ల కుమార్తె, చిత్తలూరి ఉష జన్మ దిన సందర్భంగా ఉదయం 10 గంటలకు కోదాడ ఆజాద్ నగర్ లోని సాయిబాబా గుడి మరియు శ్రీ కోదండ రామాలయం వద్ద నిరు పేద మహిళలకు ,వృద్ధులకు చీరలు ,టవల్స్ మరియు స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,సభ్యులు అందరు చిత్తలూరి ఉష కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి పబ్బా గీతా దేవి , డి ఐ చల్లా లక్ష్మి నర్సయ్య , జడ్ సి వంగవీటి నాగరాజు,డీపీవో యాదా రాణి, ఉపాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్ ,గుడుగుంట్ల సాయి,రంగా కోటేశ్వరరావు,గౌరవ సలహాదారులు గరిడేపల్లి లక్ష్మణరావు మరియు చిట్టిప్రోలు నారాయణ, గరిణే శేషగిరి, పలువురు వాసవియన్ లు పాల్గొన్నారు.

## "అంగన్వాడి పిల్లలం అందమైన మల్లెలము" పాట చిత్రీకరణ





**చిట్యాల జులై 24 (సాక్ష్యం)** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో అంగన్వాడీ టీచర్ అక్కినపల్లి ఇందిరా రచించిన "అంగన్వాడీ పిల్లలం అందమైన మల్లెలము" అనే పాట ఆడియో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది అనంతరం పాట వీడియో చిత్రీకరణ అక్కనపల్లి భీష్మచారి దర్శకత్వంలో గ్రామంలోని అంగన్వాడి సెంటర్ వన్ లో చేయడం జరిగింది. మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు వారికి పౌష్టికాహారం విలువలు తెలిపే ముందు తరం బలమైన సమాజం గా రూపొందాలనే ఉద్దేశంతో ఈ పాట చిత్రీకరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు తుడిమెళ్ళ రమేష్,కోరస్ బేబీ వింద్ర, మాస్టర్ అక్షయ, కీర్తన్ కొరియోగ్రాఫర్ కాసోజు నరసింహాచారి, అంగన్వాడి టీచర్లు ఇందిరా,బూర్గు అరుణ,బెల్లపు పరమేశ్వరి, మేడి హరికృష్ణ,నర్రా బిక్షం రెడ్డి,బూరుగు వెంకటేశ్వర్లు, మేడి రాజు,ముషం శ్రీనివాసులు, బెల్లపు అశోక్,పల్లపు ఇద్దులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ
## పిలుపుమేరకు ఎమ్మార్వోకు వినతిపత్రం



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** వంపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి కి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ద్వారా ప్రభుత్వానికి వెంటనే పిఆర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ డి ఏ మరియు బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, డీఎస్సీ 2003 వారికి ఓ పి ఎస్ అమలు చేయాలని అదేవిధంగా సామాగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మెకాల వేతనాలు వెంటనే చెల్లించాలని మినిమం టైం స్కేల్ అమలు చేయాలి అని బదిలీలు పదోన్నతులు కల్పించి, 10000 పిఎస్ హెచ్ఎం ప్రమోషన్స్ కల్పించాలని వినతి పత్రంలో ఎమ్మార్వో కమలాద్రి చారి కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల టి పి టి ఎఫ్ మరియు యూటీఎఫ్ బాధ్యులు నారాయణ గౌడ్, కనకరాజు, వి సంతోష్ కుమార్ గుప్తా, రాజేంద్రప్రసాద్, కే శ్రీనివాస్, చక్రు సింగ్, సింహం శ్రీనివాస్ ,ప్రసాద్, జీవరత్నం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ హీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### వన్ డే అస్ సైంటిస్ట్
## కార్యక్రమానికి ఎంపికైన గీతాంజలి స్కూల్ విద్యార్థి



**నర్సంపేట జులై24 (సాక్ష్యం న్యూస్ ) :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్డే అస్ సైంటిస్ట్ కార్యక్రమానికి నర్సంపేట పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.హర్షవర్ధన్ ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మన్ కీ బాత్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ విద్యార్థులు ప్రయోగశాలలో ఒకరోజు శాస్త్రవేత్తగా గడపాలని సూచించారు. ఈ క్రమంలో దేశంలోని సి ఎస్ ఐ ఆర్ కు చెందిన 37 ప్రయోగశాలల్లో జులై 21 నుంచి 25 వరకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ హైదరాబాదులోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) కు చెందిన ఎన్ జి ఆర్ ఐ పరిశోధన కేంద్రంలోని పరిశోధన వాతావరణాన్ని పరిచయం చేయడం మరియు శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ ను గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.


### కేటీఆర్ జన్మదినం
## సందర్భంగా మొక్కలు నాటిన నాయకులు



**ఖానాపురం జులై 24 (సాక్ష్యం న్యూస్) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఖానాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో బాగంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. జాతీయ రహదారిలో డివైడర్ మధ్యలో చెట్లు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జాటోత్ సదర్ లాల్, అబోత్ అశోక్, మౌలన, లాదినేని ఏల్లయ్య, మచ్చిక అశోక్, పూర్ణ, పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు సొసైటీ డైరెక్టర్లు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్యాంక్ లీకేజ్ నీటి కోసం ప్రజల అవస్థలు





**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** పట్టణ వ్యవసాయ మార్కెట్లో నిర్మించిన వాటర్ ట్యాంక్ పైపుల లీకేజీ వలన గత పది రోజులు నుండి ఇందిరానగర్, సింగపూర్, చైతన్య నగర్, సాయిరాం కాలనీ, ఏకలవ్య నగర్ కాలనీలో పది రోజులు నుండి ఈ వాటర్ ట్యాంక్ పైపులు లీకేజీ వలన కాలనీలో వాటర్ సరిగా రాక కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాటర్ ట్యాంక్ పైపులు పనులను త్వరి త్వరగా మరమ్మతులు చేసి కాలనీవాసులకు మిషన్ భగీరథ వాటర్ ను అందించాలని కోరుతూ మున్సిపల్ మేనేజర్ వెంకట లక్ష్మి మేడం కి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, నీరటి రాజేందర్, కురుమ దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాపూర్ కాలనీలో పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో గత ఏడు సంవత్సరాల నుండి పూరి గుడిసెలు వేసుకుని అక్కడే నివాసం ఉంటున్న వారికి పొజిషన్ పట్టాలు మంజూరీ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధన అనంతరం ఆర్ఐ అనంతయ్య గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ గత ఏడేళ్ల క్రితం సిద్ధపూర్కాలనీ లో పూరిపాక వేసుకుని అక్కడే నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాలి రాక అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న నేటికీ వారికి పట్టాలు మంజురు కాలేదు గత బిఆర్ఎస్ హయాంలో అనేక దపాలుగా విన్నపాలు చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం పటించుకొలేదు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రజాప్రబుత్వం ఏర్పడింది ఈ ప్రభుత్వ హయాంలోనైనా అక్కడే నివాసం ఉంటున్నా పూరి గుడిసె వాసులకుపొజిషన్ పట్టాలు మంజూరీ చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షఫీ ఎం ఏ రెహమాన్ సిపిఐ మండల కార్యదర్శి పాండు అనసూయ. బుక్కమ్మకార్యదర్శి తూమ్మపూడి బుజ్జమ్మ. సిపిఐ నాయకులు రజిని సరస్వతి గంగమ్మ శివ లీల పూలమ్మ దేవి బిపాషా .యాకుబ్అలి. ఏఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

## రేపు జరగబోయే క్యాబినెట్ మీటింగ్‌లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

– స్టేట్ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్

**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 24...** కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కోట్ల మహాలక్ష్మి టికెట్లు కొట్టిన కండక్టర్లు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని ఆర్టీసీ కార్మికులు సుచా తప్పకుండా అమలు చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కార్మికుల కోసం పోరాటం చేసిన వారుగా మీకు గుర్తింపు ఉన్నది కాబట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి సమస్యల్ని పరిష్కరించాలని 40000 కార్మికుల కుటుంబాలు దాదాపుగా 18 నెలల నుంచి వేచి చూస్తున్నారని చెప్పారు. మీరు ప్రజా పాలన ప్రభుత్వం అని చెబుతూ ప్రజలకు మంచి పాలన అందిస్తున్న సందర్భంలో ప్రజల్లో మమ్ములను కూడా ఒకరిగా భావించి మాకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకోవాలని కార్మికులు భావిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెచ్చినటువంటి మహాలక్ష్మి స్కీం ని బుజస్కంగాలపై వేసుకొని మీకు ఎక్కడ ఎటువంటి చెడు పేరు రాకుండా ఇంప్లిమెంట్ చేస్తున్న కార్మికులని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వారికి రావాల్సిన బకాయిలని చెల్లించాలని యూనియన్లను అనుమతించాలి ఆర్టీసీలో ఎలక్ట్రానిక్ బస్సులని తీస్తున్నందుకు సంతోషంగా ఉంది కానీ ఆ బస్సులను ప్రభుత్వం ద్వారా ఆర్టీసీకి ఇప్పివ్వాలని కోరుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రిక్రూట్మెంట్ ఆర్టీసీ ద్వారానే చేయించాలని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు యువతి యువకులు ఉన్నారు కాబట్టి వారికి అవకాశం కల్పించాలని ఆర్టీసీలో దాదాపుగా 16,000 మంది రిటైర్మెంట్ అయినప్పటికీ వారి ప్లేస్ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక రిక్రూట్మెంట్ చేయలేదన్నారు. ఆర్టీసీలో కన్సాల్టెడ్ పే కింద తీసుకున్నటువంటి స్టాప్ చిల్డ్రన్స్ ని నెలకు రూ.20600 వేల రూపాయలు ఉద్యోగాలు చేస్తున్నారు మూడు సంవత్సరాలు కన్సాల్టెడ్ పే కింద అపాయింట్ చేసుకున్నారు. వాస్తవం వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించాలని కోరుకుంటున్నామని కోరారు. ఆర్టీసీలో కార్మికులు రిటైర్మెంట్ కావడం వల్ల పని భారం పెరిగి కార్మికులు మహిళలు పురుషులు అనకుండ 10 గంటలు 12 గంటలు చేస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నానని తెలిపారు. సీఎం ను కలవడానికి ఎన్నోసార్లు అపాయింట్మెంట్ అడిగినా కూడా మాకు ఇవ్వడ%శీ% లేదని దయచేసి మీరు చొరవ తీసుకొని ఒకసారి మిమ్మల్ని కలిసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు సుద్దాల సురేష్ పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షాను కలిసిన రాంచందర్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 24...** తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఎన్. రాంచందర్ రావు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను ఢిల్లీలో గురువారం కలిశారు. బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత ఉత్సాహంగా కొనసాగించి తెలంగాణ అంతటా బిజెపిని విస్తరించేందుకు తన దృఢ నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తానని రాంచందర్ రావు ఈ సందర్భంగా వివరించారు.

## కల్లు గీత కార్మికులకు సేఫ్టి మోకు ముస్తాద్

– బీసీ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ శివకుమార్

**సాక్ష్యం న్యూస్ జులై 24 దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామములో మండలంలోని అన్ని గ్రామాల కల్లు గీత కార్మికులకు బీసీ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో సేఫ్టి మోకులు అందజేశారు. అదేవిధంగా సేఫ్టి మోకుతో తాడి చెట్టు ఎలా వెక్కాలో టెస్ట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 150 సేఫ్టి మోకు ముస్తాద్ లు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గౌనీ వెంకన్న,ట్రైనర్స్ బండి అశోక్, వీరగాని శ్రీనివాస్,దంతాలపల్లి గౌడ సంఘం మండల అధ్యక్షులు కార్పోతుల అనిల్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సభ్యులు కొత్త అంతయ్య, తండ రాములు, లింగయ్య, వెంకన్న , హేమగానీ వెంకన్న గునిగంటి మోహన్ వివిధ గ్రామాల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ జులై24(సాక్ష్యం న్యూస్ ) :** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 22** ....బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి కార్పొరేటర్ తో కలిసి కేకును కట్ చేశారు. అనంతరం డా. బి ఆర్ అంబెడ్కర్ భవన్లో కేటీఆర్ పుట్టినరోజు జ్ఞాపకంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు

### భక్తులకు అన్నదానం నిర్వహించిన సోమన్న శేఖర్ గౌడ్, మీనా దంపతులు





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురు దీవెనలు ఆశీస్సులు పొందారు. గురు పీఠ మునకు వచ్చిన భక్తులకు ఉసిరికాపల్లి గ్రామానికి చెందిన సోమన్న గారి శేఖర్ గౌడ్ మీన దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం ఏర్పాటుచేసిన శేఖర్ గౌడ్ మీనాలకు ట్రస్టు సభ్యులు రాజా రమణా గౌడ్ ,కల్లూరి హరికృష్ణ దంపతులకు సన్మానం చేశారు. పూజా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ , స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కేటీ రామారావు పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన తిరుమలేష్



**శేరిలింగంపల్లి, సాక్ష్యం** కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గుర్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబ సభ్యులే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటారని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్నదే మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచన అని ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమానికి కేటీఆర్ శ్రీకారం చుట్టారని ఎందరో కుటుంబాలకు కేటీఆర్ సహకారం అందించారని కేటీఆర్ అభిమానిగా ఉద్యమకారుడుగా సంవత్సరాల నుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేటీఆర్ బాధ్యతలు చేపడతారని తెలంగాణ రాష్ట్రం బి ఆర్ ఎస్ పార్టీతోనే సుభిక్షంగా ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని హైడ్రో పేరుతో లక్షల కోట్లు దోచుకుని నిరుపేదల సొంతింటి కలను వారి ఆశలను వారి జీవితాలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైందని. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి రోజులు వస్తాయని కేటీఆర్ కి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తిరుమలేస్ అన్నారు,కార్యక్రమంలో పట్లోళ్ల నరసింహారెడ్డి రాపోలు రాజశేఖర్ మార్తా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మ్యునైజేషన్ షెడ్యూల్ పూర్తి చేయడం 4-6 సంవత్సరాలలో బూస్టర్ యొక్క ప్రాముఖ్యత

– డాక్టర్ సిహెచ్ఎస్ఆర్ వర ప్రసాద్, పిల్లల వైద్యుల , ఎస్వి చైల్డ్ కేర్ క్లినిక్, మల్కాజ్‌గిరి



**సికింద్రాబాద్, సాక్ష్యం 24 జూలై** భారతదేశంలో బాల్యదశలో అందించే టీకాల పరంగా పురోగమిస్తున్నప్పటికీ, పిల్లల టీకా షెడ్యూల్‌లో కీలకమైన పాఠశాల ప్రవేశ వయస్సులో అందించాల్సిన డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు, పోలియో యొక్క బూస్టర్ మోతాదును విస్మరించవద్దని నిపుణులు తల్లిదండ్రులను మరియు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను కోరుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు వారికి ప్రాథమిక రక్షణను అందిస్తున్నప్పటికీ, కాలక్రమేణా డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు రోగనిరోధక శక్తి తగ్గుతుందని శాస్త్రీయ ఆధారాలు చూపిస్తున్నాయి. పిల్లలు సకాలంలో బూస్టర్ షాట్లు పొందకపోతే, వారు ఆరోగ్య పరంగా ప్రమాదంలో పడవచ్చు. ఇండియన్ నేషనల్ ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ఐపి) 6, 10, మరియు 14 వారాల వయస్సులో డిటిపి టీకాను, తరువాత 16%-%24 నెలల వయస్సులో బూస్టర్‌ను, మరియు 6 మరియు 14 వారాల వయస్సులో 2 ఫ్రాక్షనల్ డోస్ పోలియోను సిఫార్సు చేస్తుంది. "పాఠశాలకు వెళ్లడం ప్రారంభించడం అనేది పిల్లల జీవితంలో పెద్ద మార్పును సూచిస్తుంది. వారి రోగనిరోధక వ్యవస్థలు ఈ మార్పును నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలి, అందుకే ఈ దశలో బూస్టర్‌లు అవసరం" అని హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలోని ఎస్ వి చైల్డ్ కేర్ క్లినిక్‌లోని శిశు వైద్యుడు డాక్టర్ సిహెచ్.ఎస్.ఆర్. వర ప్రసాద్ చెప్పారు. "ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఇటీవల కాలంలో పిల్లలు 4 మరియు 6 సంవత్సరాల మధ్య వయస్సులో డిపిటి, పోలియో యొక్క బూస్టర్ మోతాదులను పొందాలని సిఫార్సు చేస్తుంది. ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాప్తి చెందే కొత్త వాతావరణాలలో ఈ షెడ్యూల్ వారిని రక్షించడంలో సహాయపడుతుంది". టీకాల ప్రాముఖ్యత గురించి ఎక్కువ మంది తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది కేవలం ఒకసారి చేసే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి, అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి.

## కేటీఆర్ డైనమిక్ లీడర్ నగర అభివృద్ధికి ఎంతో కృషి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 24..** మాజీ మంత్రి కేటీఆర్ డైనమిక్ లీడర్ అని నగరా భివృద్ధి కి ఆయన ఎంతో కృషి చేశారని ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కొనియాడారు. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజును పురస్కరించుకొని నాచారం డివిజన్ లో గ్రేటర్ బారసా నాయకులు సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై డివిజన్లోని సుమారు 100 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కేటీఆర్ పుట్టినరోజు కేకును ఎమ్మెల్యే కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులు దంత పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

### దంత వైద్యనిపుణులు డాక్టర్ ఎం భరత్ రెడ్డి

వర్ధన్నపేట (సాక్ష్యం న్యూస్ ) : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో డాక్టర్ ఎం భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఐసిపిఏ కంపెనీ సౌజన్యంతో ఉచిత దంత వైద్య అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు భరత్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు దంతాల సంరక్షణకు దంత వైద్యుల సూచనల మేరకు అవగాహనతో ఉండాలని, విద్యార్థులని ఉ



ద్దేశించి అన్నారు. ముఖ్యంగా నోటి ఆరోగ్యం శారీరక ఆరోగ్యానికి సూచిక అన్నారు. చిన్నపిల్లల్లో పాల పండ్లు శాశ్వత పళ్ళు వ్యత్యాసాల వల్ల ఎగుడు దిగుడుగా వస్తాయని ఆరు నెలల్లో ఒక్కసారి ధంత వైద్యుని కలవాలని అన్నారు. చిన్నపిల్లలు పెద్దవారు వాడే పెద్ద బ్రష్ లు,పెద్దలు వాడే పేస్టులు, వాడ రాదన్నారు.గిరిజన ప్రాంతాలలో అయితే నేటికీ వేప పుల్లలు, ఇటుక పొడి మొదలగునవి వాడుతున్నారని, కానీ చిన్నపిల్లలు చిన్నగా ఉన్న సైజు బ్రష్లు మాత్రమే వాడాలని, జనరల్ లేదా పిల్లలకు ప్రత్యేకించినా పేస్టులు మాత్రమే వాడాలని అన్నారు. ప్రాథమిక దశలలో ట్రీట్మెంట్ చేయించుకోవాలని తీసివేయాల్సి వస్తే పర్మినెంట్ పన్ను మళ్ళీ రాదు తిరిగి మిశ్రమ పళ్ళు మాత్రమే అవకాశం అన్నారు వంకర్ టింకర ఎత్తుపళ్ళు ఉంటె ముఖ సౌందర్యం మారుతుందన్నారు. పిల్లలలో దవడ హెచ్చుతగ్గులకు చిన్నప్పుడే దంత వైద్యల సహాయం తీసుకోకుంటే పెద్ద పెరిగిన తర్వాత సర్జరీలకు దారి తీయవచ్చునన్నారు. బ్రషింగ్ విధానాలు పళ్ళు పిప్పి కాకుండా ఉపయోగపడే అస్త్రాలు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకించిన పేస్టులు,బ్రష్ లు, మౌతువాష్ లు, చిన్న స్కేలులు, పేపర్,గేమ్స్ చార్టులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన వసతి గృహ వార్డెన్ వీ రాందాస్, ఏరియా హాస్పిటల్ సూపర్ టెండెంట్ డాక్టర్ నరసింహస్వామి, దంత వైద్యులు ఎం. భరత్ రెడ్డి, హాస్పిటల్ ఆర్ఎంఓ భరత్, ఐ సి పి ఏ కంపెనీ నిర్వాహకులు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

### బిజెపి స్థానిక సంస్థ ఎన్నికల మానుకోట జిల్లా కన్వీనర్ చీకటి మహేష్ గౌడ్

సాక్ష్యం న్యూస్ జులై 24 దంతాలపల్లి ప్రతినిధి
దంతాలపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల దంతాలపల్లి



మండల కన్వీనర్ సారెడ్డి రాణి రెడ్డి అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాలలో బిజెపి మానుకోట జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే ఎన్నికలను జాప్యం చేస్తుంది అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉంది అన్నారు. బిజెపి కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని పటిష్టంగా చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బూస్తాపితం అయింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువత ప్రజలు రైతులు భారతీయ జనతా పార్టీ వైపు నరేంద్ర మోడీ నాయకత్వం వైపు చూస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు క్రమశిక్షణతో పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని సంస్థగతంగా గ్రామాలలో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి గ్రామపంచాయతీ లపై కాషాయ జెండా ఎగరవేయాలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో మానుకోట పార్లమెంట్ కో కన్వీనర్ సింగారపు సతీష్, దంతాలపల్లి మండల అధ్యక్షులు గుండగాని భరత్, చిన్నాల ప్రవీణ్, ప్రవీణ్ కుమార్ గౌడ్, తూర్పాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వేళ గర్భిణికి అవస్థలు

### పురిటి నొప్పులు రావడంతో భుజాలపై వాగు దాటించిన పెద్దలు

ములుగు,జూలై24(సాక్ష్యం): సరైన రోడ్డు సౌకర్యం లేక గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న వైనం మరోటి వెలుగులోకి వచ్చింది. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు వాళ్ల కష్టాలు వర్ణణాతీతం. గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులుఆమెను ఎత్తుకుని వాగు దాటించారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామపంచాయతీ పరిధి అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి కృష్ణవేణి అనే మహిళ నిండు గర్భిణి. ఆమెకు గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటు-ంబసభ్యులు, గ్రామస్థులు ఉధృతంగా ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగులో ఆ మహిళను భుజాలపై మోసుకుంటూ వెళ్లి వాగు దాటించారు.ఈ సీజన్లో ఆస్పత్రికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. అక్కడికి చేరుకోవాలంటే మాత్రం అల్లిగూడెం- నర్సాపూర్ మార్గమధ్యలో ఉన్న కిన్నెరసాని వాగు దాటాల్సిందే. ప్రభుత్వం ఇప్పటి-కై-నా స్పందించి ఈ వాగుపై వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.

## పాలకుర్తిలో పార్టీ గెలుపుకు కృషిచేసిన వారికి సముచిత స్థానం

### తొర్రూరు ఏఎంసి, పిఎసిఎస్ చైర్మన్ లు తిరుపతి రెడ్డి, హరిప్రసాద్ రావు.

### మాజీమంత్రి కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.

సాక్ష్యం న్యూస్ జులై 24
తొర్రూరు ప్రతినిధి
పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న సమన్వయ లోపాలను సరి చేసేందుకు అధిష్టానం పిలిచి పార్టీ గెలుపుకు ఎవరు కృషి చేశారన్నది అధిష్టానానికి తెలుసని ఎవరికి ఎలాంటి స్థానం ఇవ్వాలో వారికి ఇవ్వడం జరుగుతుందని అధిష్టానం హామీ ఇచ్చినట్లు తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, తొర్రూరు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మెరుగు మల్లేశం లు అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న సమస్యల గురించి తెలుసుకునేందుకు అధిష్టానం పిలుపుమేరకు వెళ్లడం జరిగిందని పార్టీ కోసం పనిచేసిన వారెవరు చేయని వారు ఎవరు అధిష్టానానికి తెలుసని ఎవరికి ఇవ్వాల్సిన సముచిత స్థానం వారికి కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గెలుపు కోసం ఎంతో కృషిచేసి 40 వేల ఓట్లకు పైగా మెజారిటీతో గెలిపించుకోవడం జరిగిందని... అలాంటి వారిని పక్కన పెట్టి... పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని పార్టీలో చేర్చుకొని వారి మాయ మాటలు వింటూ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన వారిని పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా లోపం



ఎక్కడుందో తెలుసుకొని ఝాన్సీ రెడ్డి పార్టీ వ్యతిరేకులు ఎవరో పార్టీ సానుభూతిపరులు ఎవరో తెలుసుకోవాలని... రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రవేశపెట్టిన పథకాలు వల్ల ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటుంటే పాలకుర్తి నియోజకవర్గంలో మాత్రం సొంత పార్టీలోనే చిచ్చులు పెట్టేందుకు పార్టీలో చేరిన వారి మాటలు నమ్మి పార్టీని ఎమ్మెల్యేను గెలిపించిన వారిని విస్మరించడం సరికాదని ఇప్పటికైనా టిపిసిసి ఉపాధ్యక్షురాలు నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి పార్టీకి లాభం చేకూర్చే వారెవరు పార్టీని నష్టపోయేలా చేసే వారు ఎవరు తెలుసుకొని ముందుకు సాగి నియోజకవర్గంలో లోకల్ బాడీ ఎన్నికల్లో అందరిని కలుపుకొని పోయి అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని... లేనియెడల చెడ్డ పేరు మూట కట్టుకోవడం తధ్యమని అన్నారు. ఈ విషయంపై అధిష్టానానికి నేను కూడా చెబుతానని మాజీ మంత్రి కడియం శ్రీహరి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### యుఎస్పిసి ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం

సాక్ష్యం న్యూస్, జులై 24,
దంతాలపల్లి ప్రతినిధి:
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ



(యు.ఎస్.పి.సి) దశలవారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ దంతాలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మండల తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తాహాసిల్దార్ శ్రీదేవి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి జిల్లా మరియు మండల బాధ్యులు టి. రవీందర్ మరియు కే. వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టి, బడి ఈడు పిల్లలు ప్రైవేటుకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనర్ బెనిఫిట్స్ ను విడుదల చేయాలన్నారు. పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని కోరారు. 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలతో పాటు జి.హెచ్.ఎం, ఎస్.ఎ, పి.ఎస్.హెచ్.ఎం పదోన్నతులకు షెడ్యూల్ ను విడుదల చేయాలని,5571 పి.ఎస్.హెచ్.ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని (ఇ హెచ్ ఎస్) మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలన్నారు. మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను, కెజిబివి,యు.ఆర్.ఎస్, సమగ్రశిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి బాధ్యులు టి సురేంద్ర గుప్తా, పరంకుశ చారి , బొబ్బిలి వెంకన్న, రుద్రమరాజు, సంతోష్, యాకయ్య చిరంజీవి, రామ్మూర్తి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, జూలై 24(సాక్ష్యం న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ గార్ల మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారులు, సిబ్బంది తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు, ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలను పరిశీలించి సలహాలు సూచనలు చేశారు. మరియు మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించాలన్నారు , ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి



వారి సమాచారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించాలన్నారు, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, గార్ల మండల పరిధిలో జరుగుతున్న అబార్షన్ ల పైన విస్తృతంగా సమీక్ష నిర్వహించి 16 వారల పైన జరిగిన అబార్షన్ ల పైన నిరంతర నిఘా పెట్టాలని అనుమానిత అబార్షన్ ల యొక్క వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నకు అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, వైద్యాధికారులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, డాక్టర్ శివ డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ సక్కుబాయి, హెచ్ ఈ ఓ లోక్య, యం ఎల్. హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
జులై 24 (సాక్ష్యం న్యూస్):
జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్



కుమార్ సింగ్ , గార్ల మండలంలో ఆకస్మిక పర్యటనలు చేశారు. మండలంలోని ములకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను హాజరు వివరాలను విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల స్టోర్ గది, ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు పట్టిక మందుల స్టాక్ వివరాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం వైద్య సేవలు అందించాలని వైద్య సేవలను నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సబ్ సెంటర్ల వారీగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను సేకరించి ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని వైద్యులకు తెలిపారు. పశు వైద్య శాలను సందర్శించి గ్రామాలలో ఎలాంటి పశు వైద్య సేవలు అవసరం ఉన్న (1962) నెంబర్ లో సంప్రదించాలని నిత్యం సంచార పశు వైద్య వాహనం అందుబాటులో ఉంటుందని అన్నారు. సీజనల్ ప్రభావం దృష్ట్యా పశుసంపదకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ షెడ్యూలు ప్రకారం టీకాలు, వ్యాక్సిన్లు వేయాలని సంబంధిత పశు వైద్యాధికారులకు సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు ఆహార డైట్ మెనూ పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సేవలలో ఎలాంటి జాప్యం లేకుండా పక్కాగా డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని, డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థుల యొక్క మేధస్సును వెలికితీయాలని, ప్రతి సబ్జెక్టు వారీగా విద్యా బోధనలు కొనసాగించాలని, విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులు, నిత్యం పరిశీలించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు టాయిలెట్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఆదేశించారు. పాఠశాలకు విద్యార్థుల యొక్క హాజరు శాతం పక్కాగా నమోదు అయ్యేవిధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, స్థానిక పశు వైద్య అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 24 (సాక్ష్యం న్యూస్):
ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందిన మేక వెంకట్ రెడ్డి ని అభినందించిన డోర్నకల్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, డిప్యూటీ స్పీకర్ డా. జాటోత్ రామచంద్రు నాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ సాగు చేయాలనీ జిల్లా రైతులకు పిలుపు %-% ఎకరానికి యాభై వేల రూపాయలు రాయితీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. మహబూబాబాద్ జిల్లా కురవి రైతు వేదికలో డోర్నకల్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డా. జాటోత్ రామచంద్రు నాయక్ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందిన మేక వెంకట్ రెడ్డి ని సన్మానించి, ఆయిల్ పామ్ గెలల అమ్మకం



ద్వారా పొందిన రూ.3,10,000/- (రూపాయలు మూడు లక్షల పది వేలు) చెక్కును అందజేసి రైతులందరు కూడా పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా రైతులను అయన కోరినారు. వరి మొదలైన పంటల వలన ఇబ్బందులు ఆయిల్ పామ్ పంట వలన లాభాలు ĸ అకాల వర్షాలు, గాలులు, వడగళ్ళ వలన వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది. ĸ మార్కెట్ లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నవి. ĸ వరి, పత్తి, మిరప పంటల సాగుకు విత్తిన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కవ. ĸ అలాగే బస్తాల బస్తాలు రసాయన ఎరువులు, కలుపు మందులు మరియు పురుగు మందులు ఎక్కువగా వాడతారు. ĸ ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు తగ్గును. ĸ ఆయిల్ పామ్ పంటకు అకాల వర్షాలు, గాలులు, వడగళ్ళ వలన ఎలాంటి నష్టం జరగదు. ĸ ఈ పంటకు చీడపీడల బెడద చాలతక్కువ. కోతులు, కుక్కలు, దొంగల బెడద లేదు. ĸ రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు మరియు గిట్టుబాటు ధర కలిగిన పంట. ĸ ఆయిల్ పామ్ తోటలను 5 ఎకరాలకు భార్య, భర్తలు కలిసి చూసుకోవచ్చు. కూలీలు అవసరం లేదు. పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ. తద్వారా మేలైన వాతావరణం, కాలుష్య రహిత మంచి గాలి, నీరు, భూసారం, సేంద్రియ పదార్థం మొదలైనవి పెరుగును. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు %-% ప్రత్యామ్నాయ పంటల సాగు గడప గడపకు ఆయిల్ పామ్ సాగు %-% ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం %-% నెలనెలా స్థిరమైన ఆదాయం %-% ఆయిల్ పామ్ తోనే సాధ్యం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. వీరబాబు, మండల వ్యవసాయ అధికారి జి. నర్సింహా రావు, ఇ.జి.ఎస్. ఏ.పి.ఓ. భూపాల్ రెడ్డి, ఉద్యాన అధికారులు ఆర్. శాంతిప్రియ, ఏ.జె. శాంతి ప్రియదర్శిని, టి.జి. ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ సిబ్బంది నాగరాజు, శ్రీకాంత్, కరుణాకర్ , రైతులు మేకా వెంకట్ రెడ్డి, బండి వెంకట్ రెడ్డి, మేక వీరా రెడ్డి, పోరం రెడ్డి రామ్ రెడ్డి, ప్రతాపని పుల్లయ్య, ఎస్.కె. ప్రకాశరావు, అంబటి వీరబద్రం, రాజేంద్ర నారాయణ, బండి శ్రీను, కొర్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తియ్యని వంటకాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఇంట్లో లేదా బయట ఫంక్షన్లలో, ఇతర ఎక్కడైనా సరే తీపి వంటకాలు కనిపిస్తే రుచి చూసే దాకా వదలరు. తియ్యని వంటకాలను చూడగానే చాలా మందికి నోట్లో నీళ్లూరతాయి. అయితే తియ్యని వంటకాల కోసం ఎక్కువగా ఫూల్ మఖనాలను ఉపయోగిస్తారు. వీటిని ఆయా వంటల్లో వేసినట్లు కూడా చాలా మందికి తెలియదు. ఇక ఫూల్ మఖనాలను చాలా మంది బయట మార్కెట్‌లో చూసే ఉంటారు. వీటినే లోటస్ సీడ్స్ అని, తామర విత్తనాలు అని కూడా అంటారు. తామర విత్తనాలను వేయించి వీటిని తయారు చేస్తారు.

# ఫూల్ మఖనా లాభాలు తెలుసా..?

ఫూల్ మఖనాలు కాస్త ఖరీదు ఎక్కువగానే కలిగి ఉంటాయి. అయితే ఇవి అందించే ప్రయోజనాలు మాత్రం అద్భుతమనే చెప్పాలి. ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధిక బరువు ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అలాగే వీటిల్లో క్యాలరీలు కూడా తక్కువగానే ఉంటాయి. వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండి ఉన్నట్లుగానే అనిపిస్తుంది. ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహారం పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తమ డైట్ ప్లాన్‌లో ఫూల్ మఖనాలను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. అలాగే వీటిని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫూల్ మఖనాలలో మెగ్నిషియం ఎక్కువగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే బీపీ అదుపులో ఉంటుంది. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**కిడ్నీ సమస్యలు ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఫూల్ మఖనాలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందట. హార్ట్ ఎటాక్‌లు రాకుండా చూసుకోవచ్చని చెబుతున్నారు. ఫూల్ మఖనాలను తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే పొటాషియం ఎక్కువగా ఉంటుంది కనుక కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. దీంతో కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఫూల్ మఖనాలను తింటే క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా నివారిస్తుంది. కనుక ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.


**వీరు తినకూడదు..**

అయితే ఫూల్ మఖనాలను తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలిగినప్పటికీ కొందరికి వీటిని తింటే పడవు. గ్యాస్, అజీర్తి, మలబద్దకం వంటి సమస్యలు




వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఫూల్ మఖనాలను తినడం మానేయాలి. ఇక ఫూల్ మఖనాలను మోతాదులో తింటే ఏమీ కాదు. కానీ అధికంగా తింటే మాత్రం షుగర్ లెవల్స్ పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కనుక షుగర్ వ్యాధి ఉన్నవారు వీటిని తింటే అప్రమత్తంగా ఉండాలి. అలాగే కొందరికి వీటిని తింటే అలర్జీలు వచ్చే చాన్స్ ఉంది. ఫుడ్ అలర్జీ సమస్య ఉన్నవారు కూడా వీటిని తినకపోవడమే మంచిది. ఇక మిగిలిన ఎవరైనా సరే ఫూల్ మఖనాలను తినవచ్చు. దీంతో లాభాలను పొందవచ్చు.

# రోజూ ఒక కప్పు చెర్రీపండ్లు



చెర్రీ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వీటిని ఎక్కువగా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. చెర్రీ పండ్లను స్వీట్లు లేదా కేకులపై పెట్టి ఇస్తుంటారు. కేవలం ఆ సమయంలో మాత్రమే ఈ పండ్లను తింటుంటారు. అయితే వాస్తవానికి తీపిగా ఉన్నప్పటికీ ఈ పండ్ల ద్వారా మనకు లభించే క్యాలరీలు చాలా తక్కువే. చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చెర్రీ పండ్లతో అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. చెర్రీ పండ్లలో మన శరీరానికి ఉపయోగ పడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు చెర్రీ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శరీరానికి పోషణను అందిస్తాయి. దీంతో పోషకాహార లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు.

**గౌట్, యూరిక్ యాసిడ్ నుంచి విముక్తి..**

చెర్రీ పండ్లు మనకు మార్కెట్‌లో ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే ఇవి ఎక్కువగా వేసవి సీజన్‌లో వస్తాయి. ఈ సీజన్‌లో మనకు బయట రహదారుల పక్కన బండ్లపై ఈ పండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అందువల్ల ఈ పండ్లను మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు కొని తినవచ్చు. ఇక చెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటి వల్లే ఈ పండ్లు అంత ఎర్రని రంగులో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అందువల్ల చెర్రీ పండ్లను తింటుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, గౌట్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉన్నవారికి చెర్రీ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను రోజూ తింటుంటే యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గౌట్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

**నిద్రలేమి సమస్యకు..**

చెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే పొటాషియం, ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. పొటాషియం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. రోజూ విరేచనం సాఫీగా అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. చెర్రీ పండ్ల ద్వారా మనకు మెలటోనిన్ అనే హార్మోన్ సహజసిద్ధంగా లభిస్తుంది. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట చెర్రీ పండ్లను తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను తాగినా చక్కగా నిద్రపోవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

ఈ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే ఒళ్లు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కండరాల నొప్పులు, వాపులు తగ్గుతాయి. శారీరక శ్రమ నుంచి త్వరగా రికవరీ అవుతారు. మళ్లీ చురుగ్గా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చెర్రీ పండ్లలో గుండెకు ఎంతగానో మేలు చేసే అనేక సమ్మేళనాలు ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్ ఈ పండ్లలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్, బీపీని అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె సంబంధ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. ఇలా చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మితిమీరిన కోపం తీవ్రమైన వ్యాధులకు దారి తీస్తుంది..



కోపం రావడం సర్వసాధారణం, కానీ మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. దీని వల్ల మీరు వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. దానిని ఎలా నియంత్రించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

మనిషికి కోపం రావడం సర్వసాధారణం, కానీ మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. దీని వల్ల మీరు వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుందా? లేదా మీరు చిరాకు పడుతున్నారా? మీ సమాధానం అవును అయితే, మీరు కోపానికి సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతుండవచ్చు. అయితే, దానిని ఎలా నియంత్రించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**మితిమీరిన కోపం వల్ల ఆరోగ్య సమస్యలు**

మితిమీరిన కోపం నిద్ర రుగ్మతలకు దారితీస్తుంది. ఇది ఆందోళన, నిరాశ, అధిక రక్తపోటు, చర్మ సమస్యలు, తామర, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అదనంగా, ఇది మిమ్మల్ని డిప్రెషన్‌కు గురి చేస్తుంది, ఆందోళనను పెంచుతుంది. గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కోపాన్ని నియంత్రించుకోవడం చాలా అవసరం.

**కోపాన్ని నియంత్రించే మార్గాలు**

మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు.. మీ మనస్సు, మెదడు ప్రశాంతంగా ఉండే వరకు కొంత సమయం వరకు పరిస్థితి నుండి దూరంగా ఉండండి. మీకు కోపం వచ్చినప్పుడు మీ సమస్యను ఇష్టమైన వారితో షేర్ చేసుకోండి.
మీకు విపరీతమైన కోపం వచ్చినప్పుడు, ఒక గ్లాసు చల్లని నీరు తాగాలి.
మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. కాసేపు కళ్ళు మూసుకొని మీ శరీరానికి విశ్రాంతి ఇవ్వండి.
అలాగే, మీరు ఎందుకు కోపంగా ఉన్నారో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. మీ కోపాన్ని నియంత్రించుకోండి. అలాంటి పరిస్థితులను ఎదుర్కోవటానికి తగిన ప్రణాళికను రూపొందించండి.

# చర్మానికి పెర్‌ఫ్యూమ్ డేంజర్..

ఈ రోజుల్లో పెర్‌ఫ్యూమ్ వేసుకోకుండా ఇప్పుడు బయట అడుగుపెట్టేవారు అతితక్కువ. మంచి సువాసన కలిగించే పెర్‌ఫ్యూమ్ పొరపాటున ఈ శరీర భాగాలపై వేసుకుంటే మాత్రం చర్మానికి చాలా డేంజర్. కాబట్టి, చర్మ వ్యాధులు రాకుండా సురక్షితంగా పెర్‌ఫ్యూమ్ ఎలా ఉపయోగించాలో తెలుసుకోండి..పెర్‌ఫ్యూమ్ వాడటం చాలా సులభం. జస్ట్ స్ప్రే చేస్తే చాలు. ఇది శరీరానికి రాసుకోవడం వల్ల మంచి సువాసన మిమ్మల్ని చుట్టుముట్టి మనసుకి హాయిగా అనిపిస్తుంది. ఇందులో చక్కటి పరిమళాలు వల్ల మానసిక ప్రశాంతత కలిగి ఆత్మవిశ్వాసమూ పెరుగుతుంది. కానీ రసాయనాలతో తయారయ్యే పెర్‌ఫ్యూమ్ సరిగ్గా ఉపయోగించకపోతే అత్యంత హానికరం కావచ్చు. శరీరంలోని కొన్ని భాగాల్లో అవగాహన లేక సెంటు స్ప్రే చేస్తే అందులో వాడే కెమికల్స్ తీవ్ర దుష్ప్రభావాలు కలిగిస్తాయి. ఈ రసాయనాలు అనేక చర్మవ్యాధులకు కారణమవుతాయి. అందువల్ల, ఏయే భాగాల్లో పెర్‌ఫ్యూమ్ ఉపయోగించకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..



ఈ శరీర భాగాల్లో పెర్‌ఫ్యూమ్ వాడవద్దు.. 1.పెర్‌ఫ్యూమ్‌లో ఆల్కహాల్, ఇతర రసాయనాలు ఉంటాయి. ఇవి ముఖం, కళ్ళకు హానికలిస్తాయి. కాబట్టి జాగ్రత్తగా స్ప్రే చేసుకోవాలి.
2. అండర్ ఆర్మ్‌లకు ఎట్టి పరిస్థితుల్లో పెర్‌ఫ్యూమ్ పూయవద్దు. ప్రత్యేకించి షేవ్ చేసిన వెంటనే అస్సలు అప్లై చేయకండి. ఎందుకంటే ఇది చర్మంపై చికాకు, దద్దుర్లు కలిగిస్తుంది.
3. ప్రైవేట్ పార్ట్స్ చుట్టూ పెర్‌ఫ్యూమ్ పూయడం చాలా హానికరం. ఇది చికాకుతో పాటు ఇతర చర్మ వ్యాధులు వచ్చేందుకు కారణమవుతుంది.
4. స్క్రాచ్ లేదా గాయం ఉన్న ప్రదేశానికి పెర్‌ఫ్యూమ్ రాయవద్దు. చికాకుతో, నొప్పిని కలిగి చెడు ప్రభావం చూపిస్తుంది.
5. నోరు, ముక్కు చుట్టూ పెర్‌ఫ్యూమ్ పూయడం మానుకోవాలి. పొరపాటున ఇలా చేస్తే ఇందులోని హానికరమైన రసాయనాలు నేరుగా శరీరంలోకి చేరి హాని కలిగిస్తాయి.
6. కడుపు, నాభి చుట్టూ ఉన్న చర్మం సున్నితంగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ పూయడం అంత మంచిది కాదు.
7. చెవి లోపల లేదా చుట్టూ అప్లై చేయడం వల్ల చికాకు పట్టి క్రమంగా ఇన్ఫెక్షన్ వస్తుంది. అయితే, చెవి వెనుక పూయవచ్చు.
8. మీ చర్మంపై చెమట మరియు ధూళి ఉంటే, పెర్ఫ్యూమ్ రాయవద్దు. ఇది చికాకు మరియు సంక్రమణకు కారణమవుతుంది.

పెర్ఫ్యూమ్‌ను పరీక్షించడానికి చిట్కాలు
1. చర్మం పైన లేదా సాధారణ క్లాత్ పైన : మణికట్టు లేదా చెవి వెనుక చర్మం లేదా సాదా రంగు బట్టపైన కొద్ది మొత్తంలో అప్లై చేసి15-30 నిమిషాలు తర్వాత సువాసన ఎంత బలంగా ఉంది అనే దాన్ని బట్టి నాణ్యత అంచనా వేయండి.
2. ఉదయం పూట వాసన పీల్చుకునే సామర్థ్యం ఎక్కువ ఉంటుంది. అప్పుడు పరీక్షిస్తే మేలు.
3. ఒకేసారి అనేక పెర్ఫ్యూమ్‌లను పరీక్షించడం మానుకోండి.
4.పెర్ఫ్యూమ్ టెస్టింగ్ స్ట్రిప్ ఉపయోగించి కూడా సువాసనను మరింత ఖచ్చితంగా అంచనా వేయవచ్చు.
5.పెర్ఫ్యూమ్‌ను రుద్దవద్దు. మీ చర్మం లేదా ఫ్యాబ్రిక్‌పై సున్నితంగా అద్దండి.

**ఇన్ఫెక్షన్ నివారణకు చిట్కాలు:**
1. మంచి నాణ్యత, స్వచ్ఛత కలిగిన పెర్ఫ్యూమ్‌లనే ఎంచుకోండి. ఎందుకంటే, చౌకైన పెర్‌ఫ్యూమ్‌లలో నకిలీవే అధికం. ఇందులో ఇన్ఫెక్షన్‌లకు కారణమయ్యే హానికరమైన రసాయనాలు అధికంగా ఉంటాయి.
2. పెర్‌ఫ్యూమ్‌ను నేరుగా పీల్చుకోవద్దు. కాస్త గాలి ఎక్కువగా ఉన్న గదిలో స్ప్రే చేసుకుంటే శ్వాస సంబంధిత సమస్యలు రావు.
3. స్ప్రే చేసుకునేటప్పుడు ఎంత పరిమాణంలో వేసుకుంటున్నారో గమనించండి. ఎందుకంటే పెర్‌ఫ్యూమ్ అధిక మొత్తంలో వాడితే ఇన్‌ఫెక్షన్లు వస్తాయి.
4. మణికట్టు, మెడ, చెవుల వెనుక, మోచేతులు వంటి పల్స్ పాయింట్లు ఉన్న ప్రదేశాలకే ఎల్లప్పుడూ పెర్‌ఫ్యూమ్ రాయండి. ఇలా చేస్తే సువాసన ఎక్కువసేపు ఉండి మీరు తాజా అనుభూతి చెందుతారు.
5. పెర్‌ఫ్యూమ్ బాటిల్ మూత శుభ్రంగా ఉంచుకోండి. ఎల్లప్పుడూ మూసి ఉంచండి. అప్పుడు దుమ్ము లేదా బ్యాక్టీరియా దానిలోకి ప్రవేశించదు.
6. కొత్త పెర్‌ఫ్యూమ్ అప్లై చేసుకునేటప్పుడు చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండి. ఇది మీకు పెర్‌ఫ్యూమ్ అలెర్జీ ఉందో లేదో తెలియజేస్తుంది.
7. పెర్‌ఫ్యూమ్ రాసుకున్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
8. పెర్‌ఫ్యూమ్ పిల్లలు. పెంపుడు జంతువులకు దూరంగా ఉంచండి.
9. గడువు ముగిసిన ఉత్పత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండండి. లేబుల్ చదివి హైపోఆలెర్జెనిక్ లేదా సువాసన లేని వాటినే ఎంపిక చేసుకోండి.

# కాళ్ల వాపు వేధిస్తోందా?



శరీరానికి ప్రొటీన్లు ఎంతో అవసరం. అయితే, ఇవి జీర్ణం కాని పక్షంలో కొన్ని రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయి. అవేంటో ఈ కథనంలో కూలంకషంగా తెలుసుకుందాం.

**కాళ్ల వాపు వేధిస్తోందా? మీకీ సమస్య ఉన్నట్టే!**

ఇంటర్నెట్ డెస్క్: ప్రొటీన్లు, పీచు పదార్థం పుష్కలంగా ఉన్న ఆహారం అత్యుత్తమమైనది. ఈ ఆహారం తింటే రోజుంతా కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. తద్వారా అతిగా తినే సమస్య నుంచి బయటపడతారు. ఈ తరహా ఫుడ్స్ ఆకలికి సంబంధించిన హార్మోన్లను కూడా నియంత్రణలో ఉంచుతుంది. షుగర్ లెవెల్స్ స్థిరంగా ఉండేలా చేస్తుంది. అయితే, ప్రొటీన్ సరిగా జీర్ణం కాని వ్యక్తుల్లో కొన్ని సమస్యలు కూడా వస్తాయి.ప్రొటీన్లు సరిగా జీర్ణం కావట్లేదనేందుకు కాళ్లు చేతుల్లో వాపు ఓ ముఖ్య సంకేతం. అయితే, ఈ సమస్యకు ఇతర ప్రమాదకర కారణాలు కూడా ఉండొచ్చు. కాబట్టి, కాళ్లు చేతులు వాస్తున్నాయనగానే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.
ప్రొటీన్లు ఉన్న ఆహారం తింటే కడుపు చాలా సేపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. అయితే, ప్రొటీన్లు సరిగా జీర్ణం కాని పక్షంలో పదే పదే ఆకలిగా అనిపిస్తుంది. కాబట్టి, ఈ విషయంపై దృష్టి పెట్టాలి.

**అలర్ట్.. ఈ లక్షణాలు కనిపిస్తే ఫ్యాటీ లివర్ ఉన్నట్టు అనుమానించాలి**

ప్రొటీన్లు తక్కువగా ఉంటే గాయాలు నయం కావడం ఆలస్యం అవుతుంది. అంతేకాకుండా, కాళ్లు బెణకడం, లేదా పని ప్రదేశాల్లో తరచూ గాయాలపాలవడం వంటివి జరుగుతుంటాయి. ప్రొటీన్ల కొరత కారణంగా శరీరంలో కొల్లాజెన్ తయారీ తగ్గి ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వైద్యులు చెబుతున్నారు.
ఇక శరీరానికి ప్రొటీన్లు సరిగా అందకపోతే నడక తీరులో కూడా మార్పులు వస్తాయి. కాబట్టి, 55 ఏళ్లు పైబడిన వారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ప్రొటీన్ల కొరతతో కండరాలు క్షీణిస్తాయి. జీవక్రియలు కూడా నెమ్మదిస్తాయి. చివరకు రక్తహీనత బారిన కూడా పడతారు.

**పంటి నొప్పితో బాధపడుతున్నారా? ఈ చిన్న ట్రిక్‌తో తక్షణ రిలీఫ్!**

ఇక ప్రొటీన్లు సరిగా అందకపోతే భావోద్వేగాల్లో కూడా తీవ్రస్థాయిలో మార్పులు చోటుచేసుకుంటాయి. మెదడులో భావోద్వేగాలను నియంత్రించే న్యూరోట్రాన్స్‌మిటర్ల తయారీకి ప్రొటీన్లు అవసరం. ప్రొటీన్లు సరిగా అందని పక్షంలో న్యూరోట్రాన్స్‌మిటర్ల తయారీ మందగించి భావోద్వేగాలపై నియంత్రణ తగ్గుతుంది. ఇలాంటి సందర్భాల్లో చివరకు చికాకు, ఆగ్రహం పెరుగుతాయి. కొన్ని సందర్భాల్లో డిప్రెషన్ తలెత్తుతుంది. కాబట్టి, శరీరంలో ఈ మార్పులు కనిపించినప్పుడు వెంటనే తగు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. లేని పక్షంలో సమస్య తీవ్రమైన మరిన్ని ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని హెచ్చరిస్తున్నారు.



# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

## దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్

క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 ఆసియా కప్‌పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్ వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో బీసీసీఐ పెద్దలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్ వేదికగా సెప్టెంబర్ లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఇటీవల పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా? అనే రేంజ్‌లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్‌తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబర్ ఈ ప్రచారాన్ని కొట్టిపడేశారు. తాజాగా ఆసియా కప్‌పై క్లారిటీ వచ్చేసింది. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్‌లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. %ాజజ% షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, %ఖాజు%, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించే ఛాన్స్ ఉంది. భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. %×జజ, ాజజ% లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.

# చరిత్ర సృష్టించిన 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్

భారత యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. ఆమె సెమీఫైనల్ మ్యాచ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ తాన్ ఝోంగీని 1.5-0.5 తేడాతో ఓడించింది. ఈ టోర్నమెంట్ చేసుకుంది. ప్రపంచ నంబర్ 18 అయిన దివ్య మొదటి సెమీఫైనల్‌లో నల్లపావులతో ఆడి డ్రా చేసుకుంది. రెండో గేమ్‌లో ఆమెకు తెల్లపావులతో ఆడటం ప్రయోజనకరంగా మారింది. ఆమె మిడ్ గేమ్‌లో తాన్ ఝోంగీ చేసిన తప్పులను బలమైన రక్షణను ఛేదించలేకపోయింది. ఇప్పుడు ఈ ఇద్దరు క్రీడాకారిణులు గురువారం రాపిడ్, బ్లిట్జ్ టై-బ్రేక్ గేమ్స్ ఆడతారు. దీని ద్వారా ఫైనల్‌లో రెండో స్థానం ఎవరికి లభిస్తుందో తెలుస్తుంది. ఈ టోర్నమెంట్



చరిత్రలో ఫైనల్‌కు చేరిన మొదటి భారతీయ మహిళగా దివ్య దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో ఆమె తన మొదటి గ్రాండ్ మాస్టర్ నార్మ్‌ను కూడా సాధించింది. 19 ఏళ్ల దివ్య తెల్లపావులతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. దీంతో పాటు ఆమె 2026 మహిళల క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని ఖాయం సొమ్ముగా మార్చుకుంది. దివ్య తన నైపుణ్యాన్ని విజయంగా మార్చుకుంది. ఈ గెలుపు భారత మహిళా చెస్‌కు గొప్ప విజయం. ఇదిలా ఉండగా.. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి రెండో సెమీఫైనల్ చైనాకు చెందిన లీ టింగీతో డ్రా అయింది. ఇప్పుడు ఆమె టై-బ్రేక్ ఆడవలసి ఉంటుంది. హంపికి తెల్లపావులు ఉన్నప్పటికీ, ఆమె లీ టింగ్జీ సెమీఫైనల్స్‌లో ఇద్దరు భారతీయ క్రీడాకారిణులు ఉన్నారు. దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో అనేక గొప్ప క్రీడాకారిణులు ఓడించింది. దివ్య నిర్భయంగా, దూకుడుగా చెస్ ఆడింది. తాన్ ఝోంగీ తన బలమైన ఆటతీరుకు ప్రసిద్ధి చెందింది. దివ్య ఆమెను ఓడించి మహిళా చెస్‌లో తాను ఒక కొత్త స్టార్ అని నిరూపించుకుంది.



# వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన ఆండ్రీ రస్సెల్

వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్ మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రస్సెల్‌కు మ్యాచ్ ప్రారంభానికి ముందు అతని సహచరులు మరియు , ఆస్ట్రేలియా ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ వీడియోను కూడా పోస్ట్ చేసింది. దీంతో పాటు గిటార్ తీగలతో కూడిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. అభిమానులు, జట్టు సభ్యులు, సహోద్యోగుల గౌరవం, ప్రేమకు రస్సెల్ తన కృతజ్ఞతలు తెలిపారు.

# మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడకు

## పంత్‌కు రికీ పాంటింగ్ విలువైన సలహా

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి తీవ్రంగా గాయపడిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ విలువైన సలహా ఇచ్చాడు. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడవద్దని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడే ప్రయత్నం చేయగా.. బంతి నేరుగా అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో తీవ్ర గాయమై రక్తస్రావమైంది. రిషభ్ పంత్ గాయంపై స్పందించిన రికీ పాంటింగ్.. ఫ్రాక్చర్ కావద్దని కోరుకున్నాడు. పంత్ దూరమైతే టీమిండియా తీరని నష్టమని చెప్పాడు. 'నేల మీద పాదం పెట్టేందుకు రిషభ్ పంత్ అల్లాడిపోయాడు. గోల్ఫ్ కార్ట్ వచ్చేవరకూ దాదాపు ఆరు నిమిషాల పాటు చాలా ఇబ్బందిపడ్డాడు. బంతి తగిలిన వెంటనే అతని పాదం వాచిపోయింది. ఈ వాపే ఆందోళనకు గురిచేస్తోంది. పాదం ఎముక ఏమైనా విరిగిందా? అనే సందేహం కలుగుతోంది. విరగడం లేదా ఫ్రాక్చర్ అయితే మాత్రం పంత్ ఈ మ్యాచ్‌కు దూరమైనట్లే. అలాకాకుండా ఉంటే మాత్రం పంత్‌ను వైద్య సిబ్బంది బ్యాటింగ్‌కు రెడీ చేస్తోంది. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ రివర్స్ స్వీప్ షాట్లను పంత్ ఆడడని ఆశిస్తున్నా. మ్యాచ్ పరిస్థితిని గమనిస్తే శార్దూల్ ఠాకూర్ మెరుగ్గానే బ్యాటింగ్ చేశాడు. కానీ పంత్ ఆడిన విధానం.. అతను తీసుకొచ్చే జోష్ టీమిండియాకు చాలా అవసరం. పంత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి ఆటగాళ్లపై ఒత్తిడి ఉంటుంది. భారత అభిమానులంతా పంత్ గాయం తీవ్రమైంది కాకూడదని కోరుకోవాలి. అతను దూరమైతే టీమిండియాకు తీవ్ర నష్టం జరుగుతుంది.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. అయితే స్కానింగ్‌లో రిషభ్ పంత్ కుడి కాలి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దాంతో వైద్యులు అతనికి 6 వారాలా విశ్రాంతి తీసుకోవాలని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే పంత్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.





# పంత్‌కు 6 వారాల రెస్ట్..

## పంత్ స్థానంలో ఇషాన్‌కు చోటు!

బంతి పంత్ కాలుకు బలంగా తాకడంతో కాలు వాపు రావడంతోపాటు రక్త స్రావం కూడా జరిగింది. వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి పంత్ గాయాన్ని పరిశీలించారు. తీవ్రత పెద్దది కావడంతో అతడిని గోల్ఫ్ కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. దీంతో పంత్ ఇన్నింగ్స్ మధ్యలోనే రిటైర్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. పంత్ క్రీజును వీడిన సమయంలో 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు. పంత్ గాయం టీమ్ఇండియాకు పెద్ద ఎదురు దెబ్బగా మారనుంది. అతడు బ్యాటింగ్‌కు రాకపోతే భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లతోనే ఆడాల్సి ఉంది. ఇది జట్టుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. జట్టుకు అవసరమైతే పంత్ బ్యాటింగ్‌కు దిగుతాడని బీసీసీఐ తాజాగా పేర్కొంది. ఇక బ్యాటింగ్ తర్వాత పంత్ డగౌట్‌కే పరిమితం అవుతాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ కొనసాగిస్తాడు. ఈ మ్యాచ్‌లో పంత్‌కు తాను రివర్స్ స్వీప్ షాట్ ప్రయత్నించినప్పుడే గాయపడ్డాడు. దీనిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ స్పందించాడు. అతడికి సీరియస్ ఇంజ్యూరీ కాకుంటే బాగుండు అని కోరాడు. కాలు క్రాక్ రావడం లేదా విరగడం వంటిది జరగకూడదని ఆశించాడు. అదే క్రమంలో పంత్ ఈ విధంగా ఇంకెప్పుడు రివర్స్ స్వీప్ ఆడవద్దని అన్నాడు. ఒకవేళ పంత్ దూరమైతే భారత్‌కు పెద్ద దెబ్బ పడినట్లే అని పాంటింగ్ పేర్కొన్నాడు.

**ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతున్న భారత్‌ను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరంకాగా పంత్ కూడా అదే జాబితాలో చేరాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలిరోజు వోక్స్ వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని రివర్స్ స్వీప్ ఆడేందుకు విఫలయత్నం చేసి పంత్ గాయపడ్డాడు. బ్యాట్‌కు తగిలిన తర్వాత బంతి కుడి పాదానికి బలంగా తాకడంతో గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ టెస్టు సిరీస్‌లో పంత్ స్థానాన్ని ఇషాన్ కిషన్‌తో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి.**

# అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్ ఎదురుచూపులు

భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి



వేదికలపై తమను తాము నిరూపించుకుంటున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే, చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృధా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది. కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళ్ళు ఉన్నారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చాలా కాలంగా విస్మరిస్తున్న టీం ఇండియా క్రికెటర్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 37 సెంచరీలు, 12000 కంటే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, అతను ఇంకా అరంగేట్రం చేయలేకపోతున్నాడు. భారత క్రికెట్ కారిడార్లలో ప్రతిభ పుష్కలంగా ఉంది. దేశీయ క్రికెట్‌లో, బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. సెలెక్టర్ల దృష్టిని అలాగే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కానీ, ఈ ఆటగాళ్లలో కొంతమంది మాత్రమే టీమ్ ఇండియాలో చోటు సంపాదించడంలో విజయం సాధిస్తున్నారు. కానీ ఈలోగా, జట్టులోకి వచ్చినప్పటికీ, అరంగేట్రం చేసే అవకాశం లభించని చాలా మంది ఆటగాళ్ళు కూడా వెలుగులోకి వస్తున్నారు. స్టార్ బ్యాట్స్‌మన్ అభిమన్యు ఈశ్వరన్ విషయంలో కూడా ఇప్పుడు ఇలాంటిదే జరుగుతోంది. 29 ఏళ్ల ఈ ఆటగాడు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బాగా రాణించడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, అతను ఇంకా టీం ఇండియా తరపున అరంగేట్రం చేయలేదు. 2013లో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన అభిమన్యు ఈశ్వరన్‌కు టీమ్ ఇండియాలో చాలాసార్లు అవకాశం లభించింది. కానీ, ప్రతిసారీ అతను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ప్రస్తుతం, అతను ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాడు. అక్కడ అతను బెంచ్‌లోనే కనిపిస్తున్నాడు. దీని కారణంగా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభిమన్యు ఈశ్వరన్ బెంగాల్ తరపున 103 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 177 ఇన్నింగ్స్‌ల్లో 48.70 సగటుతో 7841 పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు ఉన్నాయి. 89 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో, అతను 9 సెంచరీలతో 3857 పరుగులు చేశాడు. 34 టి20 మ్యాచ్‌ల్లో 976 పరుగులు చేశాడు. ఈ విధంగా, అతను తన దేశీయ క్రికెట్ కెరీర్‌లో 12000 కంటే ఎక్కువ పరుగులు పూర్తి చేశాడు. అభిమన్యు ఈశ్వరన్ వయసు ప్రస్తుతం 29 సంవత్సరాలు, అంటే అతని టెస్ట్ కెరీర్‌కు ఇంకా 4-5 సంవత్సరాలు మిగిలి ఉన్నాయని గమనించాలి. యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ వంటి యువ బ్యాటర్లు దూకుడు శైలితో సెలెక్టర్లను ఆకట్టుకున్నారు. ఇది కాకుండా, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు కూడా జట్టులో ఉన్నారు. ఈ ఆటగాళ్ల ఉనికి అభిమన్యు ఈశ్వరన్ జట్టులో చోటు సంపాదించడం అంత సులభం కావడం లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను అరంగేట్రం చేయకుండానే రిటైర్మెంట్ ప్రకటించాల్సి రావొచ్చు.

# కాలికి గాయమైనప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చిన పంత్

ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుతమైన సాహసం చేశారు. కాలి బొటనవేలికి ఫ్రాక్చర్ అయ్యి, వాచిపోయినప్పటికీ, నొప్పిని భరిస్తూనే రెండో రోజు బ్యాటింగ్‌కు దిగాడు. అతని ఈ తెగువకు మైదానంలో ఉన్న ప్రేక్షకులు, కామెంటేటర్లు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి తమ గౌరవాన్ని చాటుకున్నారు. పంత్ క్రీజులోకి అడుగు పెడుతుండగా అభిమానులు భారీగా చప్పట్లు కొట్టడం, కేకలు వేయడం కనిపించింది. 27 ఏళ్ల పంత్ నిర్ణయాత్మక నాలుగో టెస్ట్ మొదటి రోజు క్రిస్ వోక్స్ వేసిన యార్కర్-లెంగ్త్ డెలివరీని రివర్స్ స్వీప్ చేసే ప్రయత్నంలో కాలి బొటనవేలికి బంతి తగిలింది. దీంతో తీవ్రమైన నొప్పికి గురై మైదానాన్ని వీడాడు. వెంటనే సాక్సులు, షూ తీయగా గాయం నుంచి రక్తం కారడం మొదలైంది. నొప్పి తీవ్రంగా ఉండటంతో అతన్ని గోల్ఫ్ కార్ట్ లో మైదానం నుండి తీసుకువెళ్లారు. ప్రాథమిక స్కానింగ్‌లో కాలి బొటనవేలికి మైనర్ కాంపౌండ్ ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో అతను కనీసం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. అయితే, బీసీసీఐ అప్పటికే ఒక ప్రకటనలో పంత్ ఈ టెస్ట్ మిగిలిన రోజుల్లో వికెట్ కీపింగ్ చేయడని, ఆ బాధ్యతలను ధ్రువ్ జురెల్ స్వీకరిస్తాడని తెలియజేసింది. గాయం తీవ్రంగా ఉన్నప్పటికీ, జట్టు అవసరాల దృష్ట్యా పంత్ రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చే అవకాశాన్ని బీసీసీఐ పరిశీలించింది. పంత్ నొప్పితో నడుస్తున్నప్పటికీ, జట్టు కోసం క్రీజులో నిలబడాలనే అతని పట్టుదల నిజంగా ప్రశంసనీయం.




# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు.. ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే. సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళుతుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు




సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు? హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి. శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు–గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు–, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు– సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా–టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉ ందనడంలో సందేహం లేదు.




# లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను: పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్

డిఫరెంట్ క్యారెక్టలు ఎంచుకుంటు–.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷–లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం. వాట్సాప్ కూడా వాడడం మానేశాను. ఇప్పటికి సంవత్సరం దాటింది.. సాదా మొబైల్ వాడుతున్నాను. సినిమాలకు సంబంధించిన కమ్యూనికేషన్ మొత్తం ఈమెయిల్ ద్వారానే జరుగుతుంది' అని అన్నారు.




# చిన్న సినిమా సైయారా.. పెద్ద విజయం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు–వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు–, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు– చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ–మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

# సూర్య, RJ బాలాజీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మాగ్నమ్ ఓపస్ 'కరుప్పు'- సూర్య పుట్టినరోజు సందర్భంగా మాస్-అప్పీలింగ్ టీజర్ రిలీజ్

సూర్య తన మాగ్నమోపస్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ #సూర్య45 కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న 'కరుప్పు' ఫస్ట్ లుక్ టీజర్ సూర్య బర్త్‌డే సందర్భంగా రిలీజ్ అవ్వడంతో ఫ్యాన్స్‌కి ఇది డబుల్ ట్రీట్ అయింది. టీజర్ ఓ మాస్ పండుగలా ఉంటుంది. సూర్య పవర్‌ఫుల్ అవతార్‌లో అదిరిపోయే లుక్‌తో



ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. తమిళం, తెలుగు, హిందీ పరిశ్రమలలో పాపులర్ కంటెంట్‌ను అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని స్కేల్, కంటెంట్ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకగా తెరకెక్కిస్తోంది. సూర్య ఫ్యాన్స్ కనిపించారు. ఆ ఇంటెన్సిటీ, ఆ స్క్రీన్ ప్రెజెన్స్ అంచనాలుకు మించి వుంది. 1 నిమిషం38 సెకన్ల టీజర్‌లో మాస్ మోమెంట్స్, ఫైర్ విజువల్స్, పవర్ ఫుల్ బీజీఎం అన్నీ అద్భుతంగా వున్నాయి. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా, ఆయనకు మాస్ జానర్‌లో చేసిన తొలి ప్రాజెక్ట్. సోషల్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న బాలాజీ ఇప్పుడు సూర్యతో కలిసి ఒక స్ట్రాంగ్, కమర్షియల్ సినిమాని తీసుకొచ్చారని టీజర్ చూస్తే అర్థమౌతోంది.

జీకే విష్ణు సినిమాటోగ్రఫీ చాలా గ్రాండ్‌గా ఉంది. ప్రతి సీన్ లో గ్రాండ్ నెస్ కనిపిస్తోంది.

సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు జోష్ తీసుకొచ్చింది. సాయి ప్రస్తుతం యంగ్ మ్యూజిక్ సెన్సేషన్‌గా ఎదుగుతున్నాడు, ఈ మూవీ అతని కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ కానుంది. అరుణ్ వెంజరాముడు ప్రొడక్షన్ డిజైన్ విజువల్స్‌కి మంచి డెప్త్ వచ్చేసింది. ఎడిటింగ్ లో కలైవాణన్ కట్‌లూ పర్ఫెక్ట్, పేస్ తగ్గకుండా స్టైల్ చూపించారు. యాక్షన్ కొరియోగ్రఫీ అదిరి పోయింది.

అన్బరివ్, విక్రమ్ మోర్ కలిసి పర్ఫెక్ట్ మాస్ సీక్వెన్స్‌లు అందించారు.

త్రిష లుక్‌ని మాత్రం ఇంకా రివీల్ చేయలేదు, థియేట్రికల్ ట్రైలర్ కోసం హోల్డ్ చేసారు. ఇతర క్యాస్టింగ్ కూడా చాలా బలంగా ఉంది. ఇంద్రన్స్, స్వసిక, అనఘ మాయ రవి, శివధా, నట్టి, సుప్రీత్ రెడ్డి ఇలా ఒక్కొక్కరు బలమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాని ఫెస్టివల్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఈ టీజర్ చూసాక కరుప్పు మాస్‌కి ఓ గిఫ్ట్‌లా రాబోతుందని అర్థమౌతోంది. పండగ సెలబ్రేషన్ ఇప్పుడే మొదలైంది.

# రాజీ లేకుండా అద్భుతంగా చిత్రీకరణ

తెలుగు సినిమా ఇండస్ట్రీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం ఎంబిఆర్‌ఎం29. ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయంగా తీసుకెళ్లిన క్రియేటివ్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి ఇప్పుడు మహేష్ బాబుతో మరో వండర్ క్రియేట్ చేయబోతున్నాడు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై వరల్డ్ వైడ్ బజ్ ఉంది. ఇప్పటిదాకా



ప్యాన్ ఇండియా సినిమా కూడా చేయని మహేష్‌ని, ఏకంగా ఇంటర్నేషనల్ స్టార్‌ని చేసేందుకు రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటు–న్నారు. మాస్, యాక్షన్, అడ్వెంచర్, ఎమోషన్, విజువల్స్... ఇలా ప్రతి యాంగిల్‌లోనూ ది బెస్ట్ అనిపించుకునేలా తెరకెక్కించి శభాష్ అనిపించుకోవాలన్న లక్ష్యంతో జక్కన్న వర్క్ చేస్తున్నట్టు– తెలుస్తుంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అంచనాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఆయన తన తాజా చిత్రం 'సర్జమీన్' ప్రమోషన్లలో భాగంగా ఈ మూవీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ..ఇప్పటివరకు ఎవ్వరూ ఊహించని విధంగా రాజమౌళి ఈ కథను తెరకెక్కిస్తున్నారు. ఇది ఓ అద్భుత దృశ్య కావ్యం. రాజమౌళి ఎంచుకునే ప్రతీ కథా భారీగా ఉంటు–ందనే సంగతి తెలిసిందే. ఈ చిత్రం కూడా అలానే ఉంటు–ంది. ఆయన కథను చెప్పడంతో పాటు–, విజువల్స్‌తో వండర్ క్రియేట్ చేయడంలో అసాధారణ ప్రతిభ కలిగిన దర్శకుడు అని అన్నారు. ?అంతేకాకుండా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులకు ఓ విజువల్ ట్రీట్‌గా నిలవనుందని పృథ్వీరాజ్ సుకుమారన్ హామీ ఇచ్చారు. ఇది మహేశ్ బాబు కెరీర్‌లోనే కాకుండా, ఇండియన్ సినిమా స్థాయిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా కనిపిస్తోంది. రాజమౌళి గత చిత్రాలు బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి బ్లాక్‌బస్టర్ విజయం సాధించగా, ఈ చిత్రం వాటికన్నా మరింత విస్తృతంగా తెరకెక్కుతుందని టాక్. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినీ ప్రేమికులతో పాటు–, ఇతర భాషల ఆడియెన్స్ కూడా ఈ చిత్రంపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు పృథ్వీరాజ్ వ్యాఖ్యలతో ఈ ప్రాజెక్టుపై మరింత హైప్ ఏర్పడింది.

# దాడిచేసిన వారిని వదలొద్దు

మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ ఝా అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు– తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ ఝా రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు–. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.



# కింగ్డమ్ బాయ్స్ ప్రచారానికి సిద్ధమయ్యారు

విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ ప్రమోషన్ కోసం సందీప్ రెడ్డి వంగా నడుం బిగించాడు. జూలై 31, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తుంది. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తన కెరీర్ పై ఆశలు పెట్టుకున్నాడు. ఇందులో రెండు షేడ్స్ లో వుంటాయని తెలుస్తోంది. అర్జున్ రెడ్డి తర్వాత అంత స్థాయి సక్సెస్ లేదని చిత్ర నిర్మాత నాగవంశీ కూడా వెల్లడించారు. అందుకే కింగ్ డమ్ పై కొత్త ప్రయోగానికి దిగారు.




అర్జున్ రెడ్డితో విజయ్ దేవరకొండ ను జాతీయ స్థాయిలో నిలబెట్టిన సందీప్ రెడ్డి వంగాతో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇలా చేయాలని విజయ్ అభిమానులు ఆశించినట్లే నేడు చిత్ర దర్శకుడు గౌతమ్ కూడా కూర్చుని ఇంటర్వ్యూ చేస్తున్న ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రామానాయుడు స్టూడియోలో వేసిన సెటప్ లో ఇది జరిగిందని తెలుస్తోంది. ఇంటర్వ్యూ అధికారికంగా పూర్తయింది, సందీప్ రెడ్డి వంగా విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి సంభాషణ కోసం కూర్చున్నారు. షూటింగ్ నుండి ముగ్గురి చిత్రం ఆన్‌లైన్‌లో విడుదలైంది, దీనితో విజయ్ అభిమానుల్లో ఉత్సాహం పొంగింది. మరి ఎటువంటి ప్రశ్నలు, సమాధానాలు వుంటాయో త్వరలో తెలియనుంది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756